


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 14-02-2023 సంపుటి : 04 సంచిక : 150 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఏపి గవర్నర్ ఆకస్మికంగా మార్పు పై రాష్ట్రవ్యాప్తంగా చర్చ!



అమరావతి ఫిబ్రవరి 13 గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను ఆకస్మికంగా మార్చి.. ఆయన స్థానంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను నియమించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 2019 జూలై 24న విశ్వభూషణ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు జగన్ ప్రభుత్వంతో విభేదాలకు వెళ్లలేదు. ప్రభుత్వం నుంచి ఏ ఫైలు వచ్చినా దానిమీద పెద్దగా ప్రశ్నించేవారు కాదు. సర్కారుకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ పూర్తి సానుకూలత ప్రదర్శించారు. జగన్ ప్రభుత్వంతో గవర్నర్ పూర్తిస్థాయిలో మమేకమైనట్లు కేంద్రం కూడా గుర్తించింది. కొందరు ఢిల్లీ పెద్దలు ఈ వైఖరిని తప్పుపడుతున్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ ఒక ఎత్తయితే.. జగన్ ప్రభుత్వ అనాలోచిత విధానాలు, పోకడలను అడ్డుకోవాల్సిన ఆవశ్యకతను కేంద్రం గుర్తించిందా అన్న సందేహం తాజా నియామకం ద్వారా వ్యక్తమవుతోంది. ఇలాంటి దూకుడుకు చెక్‌పెట్టడానికే జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను గవర్నర్‌గా నియమించారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఎప్పుడూ వివాదాల జోలికిపోని జస్టిస్ అబ్దుల్ నజీర్ అవసరమైనప్పుడు చాలా గట్టిగా వ్యవహరిస్తారని, ఒత్తిళ్లకు లొంగరని న్యాయవర్గాలు అంటున్నాయి. ఈయన ద్వారా జగన్‌కు చెక్ పెట్టవచ్చని, మరీ అడ్డగోలుగా వ్యవహరించకుండా నిలువరించవచ్చనే ఆలోచనతోనే గవర్నర్‌గా ఎంచుకున్నారని చెబుతున్నారు. జగన్ సర్కారు చట్టవ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నా.. మూడు రాజధానులు సహా అత్యంత వివాదాస్పదమైన చట్టాలు చేసినా మరో మాటకు ఆస్కారమివ్వకుండా గవర్నర్ విశ్వభూషణ్ ఆమోదముద్ర వేయడంపై ఢిల్లీ పెద్దలు అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. దానికి తాజా ఘటనే ఉదాహరణగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజధాని ఏర్పాటుకు సంబంధించి రాష్ట్రాలకు ఉన్న అధికారాలను పార్లమెంటులో ప్రస్తావించినప్పుడు.. ఆ ప్రశ్నతో నేరుగా సంబంధం లేకపోయినా.. జగన్‌రెడ్డి మూడు రాజధానుల చట్టంపై తమతో చర్చించలేదని, తమకు సమాచారం కూడా ఇవ్వలేదని కేంద్రం కొద్దిరోజుల కిందట ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆ ప్రశ్న అడిగితే ఇలాంటి సమాధానం చెప్పడం సమంజసమే. కానీ ప్రశ్నతో సంబంధం లేకుండానే జవాబిచ్చిందని.. ఆ బిల్లు విషయంలో కేంద్రం జగన్ వైఖరి పట్ల అసహనంగా ఉన్నట్లు అర్థమవుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. మూడు రాజధానుల బిల్లును విశ్వభూషణ్ కళ్లుమూసుకుని ఆమోదించారన్న ఆరోపణలు మొదటి నుంచీ ఉన్నాయి. అనేక సందర్భాల్లో కోర్టుమెట్లెక్కిన అనేక బిల్లులను గవర్నర్ న్యాయపరిశీలన కోరకుండానే ఆమోదించారన్న రాజకీయ విమర్శలూ లేకపోలేదు. 'రాష్ట్రం ఏం చెప్పినా ఎస్ అంటున్నారు. ప్రభుత్వంలో, పాలనలో ఏదైనా తప్పు జరిగినప్పుడు గవర్నర్ ఎత్తిచూపించాలి. విధానపరమైన అంశాల్లో లోపాలు, ప్రతిపాదనల్లో తప్పులుంటే గవర్నర్ వెనక్కి తిప్పిపంపించాలి. తెలంగాణలో గవర్నర్ తమిళిసై అక్కడి ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తున్నారు. ఇక్కడ ఆ స్థాయిలో కాకున్నా.. ప్రభుత్వానికి ఏది తప్పో.. ఏది ఒప్పో గవర్నర్ చెప్పగలగాలి. కానీ ఎందుకో ఆయన ఈ విషయంలో మౌనమునిలా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఏదొచ్చినా సంతకం పెట్టేస్తున్నారు' అని ఢిల్లీ పెద్దలు గుర్రుగా ఉన్నట్లు చెబుతున్నారు. కేంద్రం ఇప్పటికైతే జగన్‌రెడ్డి ప్రభుత్వంతో కొంత మేర సత్సంబంధాలనే కొనసాగిస్తోంది. కొన్ని విషయాల్లో మాత్రం ఆచితూచి అడుగు వేస్తున్నట్లు కనిపిస్తోంది. గత ఏడాది వరకు అడగడమే ఆలస్యం.. అదనపు అప్పులకు అనుమతి ఇచ్చేది. ఇప్పుడు కాస్త తగ్గించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బీజేపీ నేతల స్వరం కూడా క్రమంగా మారుతూ వస్తోంది. కొందరు కేంద్ర మంత్రులు రాష్ట్ర పర్యటనకు వచ్చి జగన్ ప్రభుత్వ వైఖరిని, విధానాలను ఘాటుగానే విమర్శిస్తున్నారు.

## 'ఏరో ఇండియా'ను ప్రారంభించిన ప్రధాని మోదీ



బెంగళూరు: ఆసియాలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శన మొదలైంది. బెంగళూరు శివారులోని యలహంక వైమానిక శిక్షణ క్షేత్రంలో 14వ 'ఏరో ఇండియా 2023 ' షోను ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం ప్రారంభించారు. అనంతరం పలు విమానాల విన్యాసాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ ప్రదర్శన ఎన్నో అవకాశాలకు రన్‌వేగా నిలుస్తుందన్నారు. "నవ భారత సామర్థ్యాలను చాటిచెప్పేందుకు బెంగళూరు గగనతలం వేదికైంది. ఏరో ఇండియా మన బలాన్ని, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు.. మన ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఈ రోజు దాదాపు 100 దేశాలు మన ప్రదర్శనలో పాల్గొంటున్నాయంటే.. భారత్‌పై ఈ ప్రపంచం ఎంత విశ్వాసంగా ఉందో స్పష్టమవుతోంది. ఇప్పుడు విదేశీ రక్షణ రంగ ఉత్పత్తులకు మన దేశం కేవలం మార్కెట్ మాత్రమే కాదు.. ఎన్నో దేశాలకు బలమైన రక్షణ భాగస్వామిగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఎదిగే దిశగా భారత్ ముందడుగు వేస్తోంది" అని మోదీ వెల్లడించారు.'ద రన్ వే టు ఏ బిలియన్ ఆపర్చునిటీస్' పేరిట నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనుంది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 98 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. 809 రక్షణ, వైమానిక రంగ ప్రదర్శనకారులు తమ విన్యాసాలను ప్రదర్శించనున్నారు. భారతీయ, విదేశీ రక్షణ రంగ సంస్థలు ఈ ప్రదర్శనలో.. భారీ ప్రదర్శనకారుల విభాగంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. వీటిల్లో ఎయిర్‌బస్, బోయింగ్, లాక్హీడ్ మార్టిన్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్, బ్రహ్మోస్ ఏరోస్పేస్, ఆర్మీ ఏవియేషన్, హెచ్‌సీ రోబోటిక్స్, సాబ్, సఫ్రాన్, రోల్స్ రాయిస్, ఎల్‌అండ్‌టీ, భారత్ ఫోర్జ్ లిమిటెడ్, హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, బీఈఎంఎల్ వంటి సంస్థలున్నాయి. ఈ ఎయిర్‌షోలో భాగంగా భారత్, విదేశీ రక్షణ కంపెనీల మధ్య రూ.75వేల కోట్ల విలువైన 251 ఒప్పందాలు జరగనున్నట్లు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఎయిర్‌షోలో భాగంగా భారత వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌధరీ పాల్గొన్నారు. స్వయంగా యుద్ధ విమానాన్ని నడిపి 'గురుకుల్' విన్యాసానికి నాయకత్వం వహించారు.

## రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారంలో జాప్యం.. అసలు కారణమిదే..: నిర్మలా సీతారామన్

ఢిల్లీ: జీఎస్టీ పరిహారం చెల్లింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందంటూ పలు రాష్ట్రాలు విమర్శిస్తున్న వేళ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిచ్చారు. ఇదే అంశంపై లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు సోమవారం ఆమె సమాధానమిచ్చారు. ఆయా రాష్ట్రాలు ఏజీ (అకౌంటెంట్ జనరల్) సర్టిఫికేట్‌ను సమర్పించకపోవడం వల్లే జీఎస్టీ పరిహారం చెల్లింపు ఆలస్యమవుతోందని వెల్లడించారు. 2017-18 నుంచి కేరళ ప్రభుత్వం ఒక్కసారి కూడా అలాంటి సర్టిఫికేట్ ఏదీ సమర్పించలేదన్న నిర్మలమ్మ.. గతేడాది మే 31 నాటికి అన్ని రాష్ట్రాలకు రూ.86,912 కోట్లు మేర జీఎస్టీ పరిహారం విడుదల చేసినట్టు తెలిపారు. జీఎస్టీ పరిహారాన్ని ఎవరికి విడుదల చేయాలనేది చట్ట ప్రకారం జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయిస్తుంది తప్ప కేంద్ర ప్రభుత్వం కాదన్నారు. రాష్ట్రాలు, కేంద్రం మధ్య ఈ చెల్లింపుల ప్రక్రియకు ఏజీ ధ్రువీకరణ పత్రం తప్పనిసరని.. ఇది అంగీకరించిన ప్రక్రియేనన్నారు. ఒకవేళ ఏజీ సర్టిఫికెట్‌ను పొందడంలో ఏదైనా ఆలస్యం జరిగితే.. అది ఏజీ, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని.. వారే సరిచేసుకోవాలన్నారు. వారి మధ్య ఏవైనా ఇబ్బందులు ఉంటే సర్టిఫికెట్ కేంద్రానికి చేరడంలో ఆలస్యం జరుగుతుండం వల్లే జీఎస్టీ పరిహారం బకాయి పడుతోందని తెలిపారు. కేరళ రాష్ట్రాన్ని ప్రస్తావిస్తూ.. జీఎస్టీ పరిహారం బకాయిల కోసం 2017-18 నుంచి 2020-21వరకు ఒక్కసారి కూడా ఆ రాష్ట్రం ఏజీ సర్టిఫికెట్‌ను పంపించలేదని తెలిపారు. అయినా.. కేంద్రం సకాలంలో బకాయిలు విడుదల చేయడంలేదని నిందిస్తున్నారన్నారు.

## మార్చి 31 నాటికి 100కు పైగా సబ్‌స్టేషన్లు: మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి: వేసవి దృష్ట్యా రాష్ట్రంలో విద్యుత్ కొరతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంపై దృష్టిపెట్టామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ ఏడాది లక్షకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్న మంత్రి.. మార్చిలోగా పెండింగ్ కనెక్షన్లు కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యుత్ సరఫరా, పంపిణీ అంశాలపై సచివాలయంలో జెన్‌కో, ట్రాన్స్‌కో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం సమీక్ష వివరాలను పెద్దిరెడ్డి మీడియాకు వెల్లడించారు. మార్చి 31 నాటికి 100కు పైగా సబ్‌స్టేషన్లు ప్రారంభిస్తామని తెలిపారు. జగనన్న కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు, సరఫరా లైన్లు పూర్తి చేయడానికి సమీక్షలో నిర్ణయం తీసుకున్నామన్నారు. థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. 2-3 నెలలకోసారి బొగ్గు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని పెద్దిరెడ్డి చెప్పారు.



## సీఎం జగన్ నేతృత్వంలో పారిశ్రామికాభివృద్ధి పరుగులు: మంత్రి వేణు



అమరావతి: సంక్షేమం ,అభివృద్ధిని రెండు కళ్లలా ప్రభుత్వం పరిపాలన చేస్తోందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు .ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని కొనియాడారు. సీఎంనేతృత్వంలో పారిశ్రామికాభివృద్ధి పరుగులు తీస్తోందని.. దేశంలో అధిక పెట్టుబడులను సాధించిన రాష్ట్రంగా ఏపీ నిలిచిందన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని మంత్రి తెలిపారు. పరిపాలన సంస్కరణలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలిచిందన్నారు. పేదరికాన్ని రూపుమాపడమే సీఎం జగన్ లక్ష్యమని పేర్కొన్నారు. డీబీటీ ద్వారా రూ.1.98 లక్షల కోట్లు అందించామన్నారు. ప్రభుత్వంపై టీడీపీ అవాస్తవాలను ప్రచారం చేస్తోందని విమర్శించారు. చంద్రబాబు మోసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.'ఏపీ జీఎస్.డిపి 11.43 శాతంగా ఉంటే.. దేశ జీఎస్.డీపీ 8.7 % శాతం ఉంది. దేశ జీఎస్.డీపీ కంటే ఏపీ జీఎస్.డీపీ 2.73% శాతం ఎక్కువ. కోవిడ్ సమయంలో దేశం వృద్ధి రేటు మైనస్ 6.60% ఉంది. మన రాష్ట్రం 0.08% శాతం వృద్ధిరేటు ఉంది. దేశంలోనే తలసరి ఆదాయంలో ఏపీ 6వ స్థానంలో ఉంది. చంద్రబాబు పాలనలో వృద్ధి రేటు 5.36 శాతమే. వైఎస్ జగన్ సీఎం సీఎం అయ్యాక వృద్ధి రేటు 11.43 శాతానికి చేరింది. వృద్ధి రేటు పెరిగితే అది అభివృద్ధి కాదా? డీపీఐఐపీ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 2022 జూలై చివరి నాటికి లక్షా 71వేల 285 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అందులో 40,361 కోట్ల పెట్టుబడులు ఏపీ సాధించింది. 2022 డిసెంబర్‌లో జగన్ పాలనలో 23,985 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐ.పీబీ ఆమోదం తెలిపింది. ఇతర రాష్ట్రాలతో పోల్చితే పెట్టుబడులు సాధించడంలో ఏపీది 5 వ స్థానం. పరిశ్రమల స్థాపనలో ఏపీది 3వ స్థానం. దక్షిణాదిరాష్ట్రాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది. 40 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేయలేకపోయాడు. పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకొస్తున్నాయి. నాలుగేళ్ల నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ లో ఏపీనే నెంబర్ 1. 2022 జూన్‌లో బీఆర్ఏపీ ఇచ్చిన రేటింగ్‌లో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. బల్క్ డ్రగ్ పార్క్ గ్రాంట్ కోసం దక్షిణాది రాష్ట్రాలన్నీ పోటీ పడితే వెయ్యికోట్ల గ్రాంట్ ఏపీకి దక్కింది. ఎంఎస్ఎంఈలకు మార్కెట్లో విస్తృత ప్రాధాన్యతను కల్పించాం. కోవిడ్ సమయంలో రీస్టార్ట్ ప్యాకేజీని పొడిగించాంరైతులను ఆదుకోవడానికి ఆర్బీకేలను ఏర్పాటు చేశాం. రైతులు మోసపోకుండా చర్యలు తీసుకున్న ఏకైక రాష్ట్రం ఏపీ. అమూల్ సహకారంతో పాడి రైతులు నష్టపోకుండా చూశాం.

## ప్రగతి భవన్‌లోనా.. ఫామ్‌హౌస్‌లోనా.. కేసీఆర్‌తో చర్చకు నేను రెడీ : కిషన్‌రెడ్డి



ఢిల్లీ : దేశాన్ని అవమానించే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్రాన్ని విమర్శించేందుకే అసెంబ్లీ సమావేశాలను వాడుకున్నారని.. బడ్జెట్‌పై కేసీఆర్ ఒక్క నిమిషం కూడా మాట్లాడలేదని విమర్శించారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ సీఎంపై నిప్పులు చెరిగారు."కేంద్రంపై కేసీఆర్ బురద జల్లుతున్నారు. బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ కాంగ్రెస్‌ను పొగిడారు.. భాజపాని విమర్శించారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టడంలో ఆయన సిద్ధహస్తుడు. నిన్నటి వరకూ కమ్యూనిస్టులను తిట్టిన ఆయన.. ఇప్పుడు వారితో కలిసి నడుస్తున్నారు. ఇక దేశ పరిస్థితులపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్‌కు దమ్ముంటే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేదు? రెండు పడక గదుల హామీ, నిరుద్యోగ భృతిపై ఎందుకు చర్చ జరపలేదు? ఎస్సీలకు మూడెకరాల భూమి ఏమైంది? భారాస పెట్టుకున్నా ఉపయోగం లేదని కేసీఆర్‌కు అర్థమైంది. తిరుమలరాయుని పిట్టకథ దేశంలో ఒక్క కేసీఆర్‌కు మాత్రమే వర్తిస్తుంది""కేసీఆర్ రాజీనామా చేస్తానని గతంలో ఎన్నోసార్లు చెప్పారు. ఇంకో ఆరేడు నెలలు ఆగితే ఆయన రాజీనామా చేసే పరిస్థితి తప్పకుండా వస్తుంది. కేసీఆర్ చెప్పిన లెక్కలపై చర్చకు నేను సిద్ధం. చర్చకు ఎక్కడికి రమ్మంటారో కేసీఆరే చెప్పాలి. చర్చ కోసం ప్రెస్‌క్లబ్‌కు వస్తారా? అమరవీరుల స్థూపం వద్దకు వస్తారా? ప్రగతి భవన్‌లోనా.. ఫామ్‌హౌస్‌లోనా.. కేసీఆర్‌తో చర్చకు ఎక్కడైనా నేను సిద్ధం""దేశ ఆర్థిక పరిస్థితిపై ఐఎంఎఫ్ ఏం చెప్పిందో కేసీఆర్ గూగుల్‌లో చూసి తెలుసుకోవాలి. రాష్ట్ర అప్పులను కేసీఆర్ ఐదు లక్షల కోట్లకు చేర్చారు. 2014లో రాష్ట్ర అప్పు రూ.60 వేల కోట్లు ఉంటే.. ఇప్పుడు 5 లక్షల కోట్లకు చేరింది. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయల దోపిడీ చేశారు. కల్వకుంట్ల కుటుంబ మంత్రులు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారు. దేశాన్ని అవమానించే విధంగా కేసీఆర్ మాట్లాడుతున్నారు. అమెరికా అప్పు జీడీపీలో 120 శాతం. యూకే అప్పు జీడీపీలో 273 శాతం. అయితే.. ఇండియా అప్పు జీడీపీలో 19.9 శాతం మాత్రమే. హైదరాబాద్ తలసరి ఆదాయం ఎంత? కుమురం భీం జిల్లా తలసరి ఆదాయం ఎంత?" అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

## దేశ జీడీపీపై ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నల వర్షం.. స్పందించిన కేంద్రం!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నివేదిక ప్రకారం 2013-14లో రూ. 89,796 రూపాయలుగా ఉన్న భారతదేశ జీడీపీ తలసరి 2021-22 నాటికి రూ.1,72,913 రూపాయలకు పెరిగిందని ప్రణాళిక శాఖ సహాయ మంత్రి రావ్ ఇంద్రజిత్ సింగ్ వెల్లడించారు. దేశ జాతీయ ఆదాయంలో టాప్ 1 శాతం కలిగిన ధనికులు 40 శాతం, టాప్ 10 శాతం కలిగిన ధనికులు 57 శాతం ఉంటే, దిగువనున్న 57 శాతం మంది ప్రజలు జాతీయ ఆదాయంలో కేవలం 13 శాతం మాత్రమే కలిగి ఉన్నారన్న వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్-2022 గణాంకాలు వాస్తవమేనా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజ్యసభలో ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్టు -2022 నివేదిక సందేహాస్పదంగా ఉండడంతో దానిని పరిగణలోకి తీసుకోలేమని అన్నారు. ఆ నివేదిక ఆధారంగా కోరిన వివరాలపై వ్యాఖ్యానించలేమని తెలిపారు. దేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు తొలగించేందుకు, వీక్షిత్ భారత్ ఉద్దేశాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌పైజీడీపీతో పాటు ఆంధ్రప్రదేశ్లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే ప్రతిపాదనపై ఎంపీ విజయ సాయి రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు. ఏపీలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా? ఢిఫెన్స్ కారిడార్లకు సేవలందించే విధంగా ఎన్‌సీసీ కేడెట్లకు సాంకేతిక శిక్షణ అందించనున్నారా? డిఫెన్స్ కారిడార్లలో ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏవైనా చేపట్టనున్నారా? ఉంటే వాటికి సంబంధించిన వివరాలు తెలపాలని అన్నారు.

## గవర్నర్ బిశ్వభూషణ్‌తో సీఎం జగన్ దంపతుల భేటీ

అమరావతి: గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు భేటీ అయ్యారు. ఏపీ గవర్నర్‌గా మూడున్నరేళ్లపాటు సేవలందించి ఛత్తీస్‌గఢ్‌కు బదిలీపై వెళ్తున్న బిశ్వభూషణ్‌కు సీఎం జగన్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా సుప్రీకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను కేంద్రం నియమించిన విషయం తెలిసిందే. ఏపీతోపాటు దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలకు గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా ప్రస్తుతం ఏపీ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బిశ్వభూషన్ హరిచందన్‌ను చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి గవర్నర్‌గా వెళ్లనున్నారు.



# సంపాదకీయం

మంగళవారం 14-02-2023

## ఇండియాలో కార్పొరేట్ వార్..?

నిజం గడప దాటే సరికి, అబద్ధం పపంచాన్ని చుట్టి వస్తుందని అంటారు. నిజానిజాలు ఎలా ఉన్నప్పటికీ, కార్పొరేట్ దిగ్గజం అదానీ మహా పతనం వెనక మరో కార్పొరేట్ దిగ్గజం విప్రో అధినేత అజీమ్ ప్రేమ్ జీ హస్తం ఉందనే ప్రచారం అయితే జోరుగా సాగుతోంది. నిజానికి అదానీ వ్యవహారం బయటకు వచ్చినప్పటి నుంచి అసలేం జరిగింది అనే విషయంలో ఆరోపణలు, ప్రత్యారోపణలతో పాటుగా అనేక ఊహగానాలు, వ్యూహాగానాలు వినిపిస్తున్నాయి. పట్టుమని పది మంది ఉద్యోగులు లేని అమెరికా స్థావరంగా పనిచేస్తున్న షార్ట్ సెల్లర్ స్టాక్ బ్రోకర్ సంస్థ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ నివేదిక ఆధారంగా జరుగతున్న చర్చ రోజుకో మలుపు తిరుగుతోంది. ఇంతలోనే రాజకీయ జోరబడి పార్లమెంట్ వేదికగా అధికార ప్రతిపక్ష పార్టీలు ఆదానీకి అటూ ఇటూ నిలవడంతో కార్పొరేట్ రాజకీయ అక్రమ సంబంధాలపై పాత, కొత్త చర్చ తెరమీదకు వచ్చింది. హిండెన్‌బర్గ్ రిసెర్చ్ నివేదిక ఆధారంగా జరుగతున్న చర్చ రోజుకో మలుపు తిరుగుతోంది. ఇంతలో ఒక్క సారిగా కుప్పకూలిన అదానీ మార్కెట్ విలువ మెల్లిమెల్లిగా పెరుగుతున్న వార్తలు వస్తున్నాయి. మరోవంక 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించేందుకు అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నట్లు అనుమానిస్తున్న కుట్రలో భాగంగా అదానీని టార్గెట్ చేశారనే అనుమనాలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం అదానీ వ్యవహారంలో అంటీ ముట్టనట్లు ఉన్నట్లు ఉంటూనే లోగుట్టును వెలికి తీసేందుకు గట్టిగా నడుం బిగించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే అదానీ వ్యవహారంలో కుట్ర కోణాన్ని లోతుగా అధ్యయనం చేస్తున్న భారత దర్యాప్తు సంస్థలు విప్రో కంపెనీ యజమాని పారిశ్రామికవేత్త అజీమ్ ప్రేమ్‌జీ చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఆర్ఎస్ఎస్ అధికార పత్రిక ఆర్గనైజర్‌లో వచ్చిన కథనం ఆ అనుమానాలను మరింతగా బలపరిచే విధంగా ఉందని అంటున్నారు. హిండెన్‌బర్గ్ వెనుక ఒక కమ్యూనిస్ట్ నాయకుని సతీమణి, జర్నలిస్ట్, నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఇండియా పేరున నడిచే ఒక స్వచ్ఛంద సంస్థ, వామపక్ష భావజాలాన్ని ప్రచారం చేసే ఒక వెబ్‌సైట్ ఉందని, వీటన్నింటికీ అజీమ్ ప్రేమ్‌జీ నడిపే స్వచ్ఛంద సంస్థ ఐపీఎస్ఎంఎఫ్ నిధులు సమకూరుస్తోందని ఆర్గనైజర్ కథనంలో పేర్కొంది. ఆర్గనైజర్ కథనం ప్రకారం, ఆస్ట్రేలియాలో పర్యావరణ పరిరక్షణ ముసుగులో పనిచేస్తున్న బాబ్ బ్రౌన్ ఫౌండేషన్ (బీబీఎఫ్) అనే స్వచ్ఛంద సంస్థ, ఆదానివాచ్. ఆర్గ అనే వెబ్‌సైట్‌ను నడుపుతోంది. "అదానీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి ఉద్దేశించిన ఈ వెబ్‌సైట్‌కు అజీమ్ ప్రేమ్‌జీ నిర్వహించే సోరోస్, ఫోర్డ్ ఫౌండేషన్, రాక్‌ఫెల్లర్, ఒమిడ్యార్, బిల్ గేట్స్‌లు కూడా ఆర్థిక సహాయం చేస్తున్నారు. హిండెన్‌బర్గ్ కేవలం బంటు. అసలు సూత్రధారి అజీమ్ ప్రేమ్‌జీ అతని కోసం పనిచేస్తున్న వామపక్ష భావజాల సంస్థలు, వ్యక్తులు" అని ఆర్గనైజర్ పేర్కొంది. అలాగే ది వైర్ ఎడిటర్ సీమా చిస్తీ ( సిపిఎం నేత సీతారం ఏచూరి భార్య) కూడా అదానీ వ్యతిరేక కుట్రలో భాగస్వామిగా ఉన్నారని ఆస్ట్రేలియాలో అదానీ కాల్ ప్రాజెక్ట్స్ కు వ్యతిరేకంగా 2017లోనే ది వైర్ కథనాలు రాసిందని ఆర్గనైజర్ పేర్కొంది. అదానీ ఒక సాకు మాత్రమే అజీమ్ ప్రేమ్‌జీ లక్ష్యం మోడీ. అందుకే ఆల్ట్‌న్యూస్, ది వైర్, ది కారవాన్, ది న్యూస్ మినిట్ వంటి మోదీ వ్యతిరేక వెబ్‌సైట్‌లన్నింటికీ ప్రేమ్ జీ భారీ మొత్తంలో డబ్బు ఇస్తున్నారని ఆర్గనైజర్ ఆరోపించింది. అయితే ఎంతకాదన్నా నిప్పు లేనిదే పోగారాడు. అలాగే ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా ఎవరు ఎంతగా ఎదురు దాడి చేసినా, నిజం నిలకడ మీద తెలుస్తుంది. అయితే ఈ లోగా పుణ్య కాలం పూర్తయి పోతుంది. ఏమి జరిగిన ఎన్నికల వరకే, ఎన్నికల తర్వాత అంతా గప్ చిప్.. అందుకే, నిజం ఎంతో నిగ్గు తేల్చేందుకు ప్రతిపక్షాలు కోరుతున్నా జేపీసీ కాకున్నా సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి విచారణ జరగవ వలసిన అవసరం అయితే ఉందని అంటున్నారు.

# టీడీపీ గూటికి మహాసేన రాజేష్

కాకినాడ, ఫిబ్రవరి 13,తూర్పుగోదావరి జిల్లాలో జనసేనకు వింత అనుభవం ఎదురైంది. ఇన్నాళ్లు జనసేనకు మద్దతుగా ఉన్న మహాసేన రాజేష్ ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. ఎలాగూ జనసేన టీడీపీతో పొత్తుపెట్టుకుంటుందని ముందే ఊహించిన ఆయన... టీడీపీలోకి జంప్ అవుతున్నారు. ఇప్పటికే టీడీపీ సీనియర్ నేతలతో భేటీ అయిన ఆయన పార్టీలో చేరడంపై చర్చించారు. టీడీపీ కీలక పదవి ఇచ్చేందుకు చంద్రబాబు సుముఖంగా ఉన్నాయని, పార్టీలో చేరితే మంచిదని రాజేష్ టీడీపీ నేతలు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై జనసేన నేత నాగబాబు స్పందించారు. మహాసేన రాజేష్ గురించి జనసైనికులు తప్పుగా మాట్లాడకండని, ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ పార్టీలో అయినా చేరవచ్చన్నారు. అది ఆయన ఇష్టమని నాగబాబు ట్వీట్ చేశారు. మహాసేన రాజేష్ టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చంద్రబాబు సమక్షంలో పెద్దాపురంలో ఆయన టీడీపీ కండువా కప్పుకోనున్నట్లు వెల్లడించారు. జనసేన పార్టీలో చేరాలని భావించామని, కానీ టీడీపీ నేతల నుంచి ఫోన్ రావడంతో వారి సూచన మేరకు ఆ పార్టీలో చేరుతున్నట్లు రాజేష్ తెలిపారు. 2018లోనే టీడీపీలో చేరాలని భావించామని కానీ కొందరు అడ్డుపడ్డారని రాజేష్ తెలిపారు. గతంలో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వడానికి కొన్ని కారణాలు ఉన్నాయన్నారు. అనంతరం మహాసేన చేసిన పోరాటాలకు టీడీపీ, జనసేన మద్దతుగా నిలిచాయన్నారు. 2018లోనే చంద్రబాబును కలిశానని, కానీ ఓ నేత టీడీపీలోకి రాకుండా అడ్డుపడ్డారని రాజేష్ చెప్పుకొచ్చారు. దీంతో ఆ సమయంలో వైఎస్ జగన్ పిలవడంతో ఇష్టం లేకుండానే వైసీపీలో చేరామన్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు మారిపోయాయని, దళితులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలు చేయడంతో తమపై కేసులు పెట్టి వేధించారన్నారు. మహాసేన కష్టాల్లో ఉన్నప్పుడు టీడీపీ, జనసేన మద్దతుగా నిలిచాయని రాజేష్ తెలిపారు. టీడీపీలో జాయిన్ అవ్వాలని భావించిన ఓ రాష్ట్ర స్థాయి నేత అడ్డుపడడంతో కుదరలేదని, దీంతో జనసేనకు దగ్గరయ్యామన్నారు. జనసేన చేపట్టిన కొన్ని కార్యక్రమాలకు ఆ పార్టీ ఆహ్వానం మేరకు హాజరయ్యానని రాజేష్ గుర్తు చేశారు. జనసేన పార్టీ కోసం కష్టపడదామని సిద్ధమయ్యామని, కానీ పరిస్థితులు మారిపోయాయన్నారు.

దీంతో 2022 డిసెంబర్ 8న అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ పేరుతో కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయించామన్నారు. జనసేన ప్రస్తుతం బీజేపీతో పొత్తులో ఉందని, భవిష్యత్తులో టీడీపీతో జతకడితే బీజేపీ ఎంపీ సీట్లు అడుగుతుందని సమాచారం ఉందన్నారు. టీడీపీ కూడా జనసేన పార్టీతో పొత్తు పెట్టుకునే యోచనలో ఉంది కాబట్టి ఆ పార్టీలో చేయాలని చేరాలని నిర్ణయించుకున్నామన్నారు. టీడీపీ నేతలు తనకు ఫోన్ చేసి పార్టీలోకి ఆహ్వానించినట్లు మహాసేన రాజేష్ చెప్పుకొచ్చారు. తనను గతంలో వ్యతిరేకించి నేతలో మార్పు వచ్చిందని ఆయన మహాసేనను తప్పుగా అర్థం చేస్తున్నారని ఫీలయ్యారన్నారు. మహాసేన అగ్ర వర్ణాలకు వ్యతిరేకంగా మాట్లాడిందని అనుకున్నారని, పూర్తి సమాచారం తెలియక మాట్లాడామని ఆ నేత చెప్పారన్నారు. జనసేనలో చేరడానికి సిద్ధమైనా, టీడీపీ నేతల మాటలను బట్టి ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని మహాసేన రాజేష్ తెలిపారు. జనసేనకు దగ్గరయ్యాం కాబట్టి ఆ పార్టీలో చేరాలని భావించామని కానీ జనసేన పార్టీ ఎప్పుడూ తనను పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపింది. పొత్తులపై స్పష్టత వచ్చిన తర్వాత రాజేష్ ను పార్టీలోకి తీసుకుందామని జనసేన అగ్రనేతలు భావించినట్లు తెలిసిందన్నారు. మహాసేన ఎప్పుడూ సీట్లు గురించి ఆలోచించలేదని, కానీ వారి నిర్ణయాన్ని గౌరవించాలన్నారు. ఈ పరిణామాల మధ్య తమ నిర్ణయాన్ని మార్చుకుని టీడీపీ చేరాలని భావించినట్లు మహాసేన రాజేష్ స్పష్టం చేశారు.

# ఆరెంజ్ అలెర్ట్.....

విశాఖపట్టణం, ఫిబ్రవరి 13,క్షిణ బంగాళాఖాతంలో, శ్రీలంకకు దిగువన బలమైన మేఘాలు, తేమ గాలులు కేంద్రీక్రుతం అయ్యాయి. వీటివల్ల తెలుగు రాష్ట్రాలపై ఎలాంటి ప్రత్యేక ప్రభావం పడబోదని వాతావరణ నిపుణులు తెలిపారు. ఉత్తర భారతం నుంచి వస్తున్న పొడి గాలుల ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం లేదని తెలిపారు. ఉత్తర వాయువ్య దిశ నుంచి వస్తున్న పొడిగాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అంచనా వేశారు. వచ్చే మూడు రోజులు రాత్రి వేళ ఉష్ణోగ్రతలు తగ్గడంతో పాటు పగటిపూట వేడి పెరుగుతుందని అంచనా వేశారు..ఆంధ్రప్రదేశ్ వాతావరణ విభాగం తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్, యానాం ప్రాంతాల్లో దిగువ ట్రోపోస్ఫిరిక్ స్థాయిల్లో ఈశాన్య, తూర్పు దిశలలో గాలులు వీస్తున్నాయని వెదర్ బులెటిన్ లో పేర్కొన్నారు. ఈ వాతావరణ పరిస్థితుల వల్ల ఏపీలోని ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు పొడి వాతావరణమే ఉంటుందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటనలో తెలిపింది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ లో కూడా పొడి వాతావరణమే ఉండనుంది. రాయలసీమలో వచ్చే మూడు రోజులు పొడి వాతావరణమే ఉండనుంది.'రాష్ట్రంలో వాతావరణం మళ్లీ మారనుంది. ఇక మెల్లగా చలి కాలం నుంచి ఎండా కాలానికి మారనుంది. సాధారణంగా ఫిబ్రవరి మొదటి రెండు వారాల్లో అంతగా ఎండ ఉండదు, కానీ ఈ సారి మాత్రం వేసవి కాలం కాస్త ముందుగా, మరింత జోరుగా మొదలవ్వనుంది. మరో ఐదు రోజుల వ్యవధిలో ఉష్ణోగ్రతలు 4-5 డిగ్రీలు రాష్ట్ర వ్యాప్తంగా పెరగనుంది. అనంతపురం నుంచి నెల్లూరు మధ్యలో, నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు ఉష్ణోగ్రతలు ఒక సారిగా వేడికానుంది. ఇప్పుడే 40 డిగ్రీలు రావు కానీ 37 డిగ్రీల వరకు పలు ప్రాంతాల్లో నమోదవ్వనుంది. ముఖ్యంగా విజయవాడ - గుంటూరు ప్రాంతం, అలాగే నంధ్యాల జిల్లాలో రాష్ట్రంలోని మిగిలిన భాగాలకంటే వేడిగా ఉండనుంది. మరోవైపున చలి కూడా ఉంటుంది. రాత్రి వేళల్లో చల్లగా ఉండే వాతావరణం ఉంటుంది." అని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు.

# ఎమ్మెల్సీ కోసం ఆశావహుల ప్రయత్నాలు

విజయవాడ, ఫిబ్రవరి 13,ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌సీపీ నేతలకు పదవుల పండుగ వచ్చింది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఖాళీ అవుతున్న 8 స్థానాలు వైసీపీ ఖాతాలోనే పడే అవకాశాలు ఉన్నాయి. మరో ఐదు ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాలకు సంబంధించి ఇప్పటికే బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపింది. పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలతోపాటు స్థానిక సంస్థల కోటాలో 8 స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో అధికార వైసీపీ స్థానిక సంస్థలపై ప్రత్యేక దృష్టి సారించింది. సామాజికవర్గాల వారీగా పార్టీకి విధేయతగా పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని ఇప్పటికే సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో 2017లో స్థానిక సంస్థలకు సంబంధించి 8 శాసన మండలి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం మార్చి 29 తేదీతో వారి పదవీ కాలం ముగియనుంది. దీంతో నెల్లూరు జిల్లాకు సంబంధించి వాకాటి నారాయణ రెడ్డి , అనంతపురం నుండి గుణపాటి దీపక్ రెడ్డి , కడప నుండి బీటెక్ రవి పై మూడు స్థానాలకు సంబంధించి మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగియనుంది. అలాగే, పశ్చిమ గోదావరి జిల్లా నుండి ఎం వెంకట సత్యనారాయణ, తూర్పు గోదావరి నుండి చిక్కాల రామచంద్రరావు, శ్రీకాకుళం నుండి శత్రుచర్ల విజయరామ రాజు, చిత్తూరు నుండి బీఎస్ నరసింహులు (దొరబాబు), కర్నూలు నుండి కేఈ ప్రభాకర్ తెలుగుదేశం పార్టీకి చెందిన పై ఐదు మంది ఎమ్మెల్సీల పదవీకాలం మే 1తో ముగియనుంది. అయితే, పై 8 స్థానాలకు మార్చి 13వ తేదీ ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని చోట్లా వైఎస్ఆర్‌సీపీకి పూర్తి స్థాయిలో బలం ఉంది. అధికార వైసీపీ ఎమ్మెల్సీ టిక్కెట్లు ఆశించేవారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్లు ఆశించి అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ నుండి తప్పుకుని అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేసిన పలువురు సీనియర్ నేతలుసైతం ఎమ్మెల్సీ టిక్కెట్లు ఆశిస్తున్నారు. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో వీరి సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. గతంలో హామీ ఇచ్చిన నేతల పేర్లతోపాటు తాజాగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న మరికొంత మంది నేతల పేర్లను పరిశీలిస్తున్నారు. 8 జిల్లాల్లో సామాజికవర్గాల వారీగా అభ్యర్థులను ఖరారుచేసే

దిశగా సీఎం జగన్ అడుగులు వేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో రెడ్డి సామాజికవర్గం నుండి ఎమ్మెల్సీ టిక్కెట్ ఆశించేవారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో ఆయా జిల్లాల్లో ఖాళీ అవుతున్న స్థానాల్లో ఆసామాజికవర్గానికి చెందిన పార్టీ విధేయులకు అవకాశం కల్పించి ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో ఇతర సామాజికవర్గాలకు ప్రాధాన్యత కల్పించేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి 13 జిల్లాల్లో దాదాపుగా 90 శాతం పైగా వైసీపీ మద్దతు దారులే స్థానిక సంస్థల్లో విజయం సాధించారు. పంచాయతీలతోపాటు మండల పరిషత్‌లు జిల్లా పరిషత్‌లు అధికార వైసీపీనే సొంతం చేసుకుంది. మార్చి 13న జరగనున్న స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి అధికార పార్టీ నుండి టిక్కెట్లు ఆశించేవారి సంఖ్య రోజురోజుకూ మరింత పెరుగుతోంది. అయితే ఈ సారి ఎమ్మెల్యే రేసులో ఉన్న వారికి టిక్కెట్లు ఇవ్వలేని వారు ఉంటే వారికి ఎమ్మెల్సీ టిక్కెట్లు ఇవ్వాలన్న ఆలోచన సీఎం జగన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. త్వరలోనే అభ్యర్థుల్ని ఖరారు చేయనున్నారు.

# అచ్చెన్న ఇమేజ్ పెంచుకోవడం ఎలా



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, టీడీపీలో ప్రస్తుతం చర్చంతా ఆ లీడర్ గురించే. పార్టీ వ్యవహారాల్లో కీలకంగా ఉన్న ఆ నాయకుడి వల్లే.. ఇమేజ్ డ్యామేజ్ అవుతోందన్న చర్చ నడుస్తోందట. ఇది అనుకోకుండా జరుగుతోందా.. లేక కావాలని చేస్తున్నారా అనేది అంతు చిక్కడం లేదట. ఇంతకీ టీడీపీలో చర్చగా మారిన ఆ నేత ఎవరు? ఆయనేం చేస్తున్నారు?అచ్చెన్నాయుడు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు. పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత టీడీపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. పార్టీలో అత్యంత కీలక వ్యక్తుల్లో ఒకరిగా ఉన్నారు. పార్టీ తీసుకునే నిర్ణయాల్లో అచ్చెన్న పాత్ర లేకుండా ఏదీ జరగదనే భావన దాదాపుగా ఏర్పడింది. అయితే తక్కువ టైమ్‌లోనే కీలక పొజిషన్‌కు ఎలా చేరారో.. అంతేస్థాయిలో విమర్శలు కూడా ఎదుర్కొంటున్నారు అచ్చెన్నాయుడు. గతంలో టీడీపీ గురించి ఓ లీడర్‌తో అచ్చెన్న కామెంట్ చేసింది మొదలు.. వివిధ సందర్భాల్లో ప్రత్యర్థి పార్టీలకు.. సోషల్ మీడియాకు ఈజీగా దొరికిపోతున్నారనే చర్చ సాగుతోంది. ఒకటికి రెండు సందర్భాల్లో టీడీపీపై అచ్చెన్న చేసిన కామెంట్స్ పార్టీని ఇరుకున పెట్టాయి కూడా. తన పేరు లేకుండానే ప్రెస్‌నోట్ ఇచ్చేశారని అసెంబ్లీ కమిటీకి సమాధానం ఇచ్చారు. ఇటీవల పాదయాత్రలో పోలీసులను ఉద్దేశించిన వ్యాఖ్యలు.. ఒకటి రెండు సందర్భాల్లో అధికారంలోకి వచ్చినా అధినేతను నమ్మలేం అంటూ చేసిన కామెంట్స్ కలకలం రేపాయి. తాజాగా పార్టీ నేత చేస్తున్న పాదయాత్రకు చిత్తూరు పట్టణంలో లభించిన ఆదరణపై టీడీపీలోనే చర్చ ఉంది. దాని మీద పార్టీ వర్గాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. ఆ విషయాన్ని బయటకు పొక్కకుండా చాలా జాగ్రత్తలు పడింది టీడీపీ అధిష్ఠానం. అచ్చెన్న కారణంగా చిత్తూరు వ్యవహారం కూడా బయటకు వచ్చిందని టీడీపీలో లేటెస్ట్ టాక్. ఏపీ టీడీపీ చీఫ్ హోదాలో ఆయన నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పాదయాత్ర ఫెయిల్యూర్ బాటలో ఉందన్న వైసీపీ విమర్శలకు మరింత బలం చేకూరేలా అచ్చెన్న టెలికాన్ఫరెన్స్ నిర్వహించారనేది ఆ చర్చ సారాంశం. ఆ టెలీకాన్ఫరెన్స్ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో పాదయాత్రలో పాల్గొంటున్న నేతతోపాటు పార్టీ ఇమేజ్ కూడా డ్యామేజ్ అయిందనే వాదన వినిపిస్తోందట. పార్టీ అధినాయకత్వం నిర్వహిస్తున్న టెలికాన్ఫరెన్సులు లీక్ కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కానీ అచ్చెన్న టెలికాన్ఫరెన్స్ ఆడియో క్లిప్ ఎలా బయటకు వచ్చిందనేది ప్రశ్న. ఇది బయట వ్యక్తుల పనా.. లేక ఇంటి దొంగల కుట్ర అని ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అచ్చెన్న వ్యవహార శైలి.. గతంలో బయటకొచ్చిన ఆయన ఆడియో.. వీడియో క్లిప్పులు.. ఆయన చేసిన కామెంట్స్ ఏ విధంగా వైరల్ అయ్యాయో ప్రస్తావిస్తూ.. వాటికీ వీటికి ఏదైనా లింక్ ఉందా అని ప్రశ్నిస్తున్నారట.

# ఆమంచి మళ్లీ జంప్..?

ఒంగోలు, ఫిబ్రవరి 13,వైఎస్ఆర్‌సీపీ పర్చూరు నియోజకవర్గ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు ఆమంచి స్వాములు జనసేనలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. జనసేన పార్టీ ప్రస్తుతం క్రియాశీల సభ్యత్వం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా స్వాములు పేరుతో చీరాల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చీరాలలోని ఆమంమచి అనుచరులు జనసేన క్రయాశీల సభ్యత్వం తీసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాల్లో కలకలం బయలుదేరింది. ఎన్నికలకు ముందు పార్టీకి ఇబ్బందికర పరిణామాలు ఎదురవుతాయేమోనని ఇతర నేతలు ఆందోళన చెందుతున్నారు. గతంలో చీరాలలో టీడీపీ, వైసీపీలను ఓడించి ఎమ్మెల్యేగా గెలిచిన ఆమంచి కృష్ణమోహన్ ఆమంచి కృష్ణమోహన్ 2014 ఎన్నికల్లో నవోదయం అనే సొంత పార్టీ పెట్టుకుని చీరాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. టీడీపీ రెండో స్థానంలో ఉండగా.. వైఎస్ఆర్‌సీపీ మూడో స్థానంలో నిలబడింది. ఆ తర్వాత కృష్ణమోహన్ టీడీపీలో చేరారు. కానీ ఎన్నికలకు ముందుగా పార్టీ మారి... వైఎస్ఆర్‌సీపీలో చేరారు. కానీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కరణం బలరాం చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ ఆయన వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ గా కొనసాగుతూ.. అధికార పార్టీ నేతగా తన హవా కొనసాగించారు. కానీ ఎప్పుడైన ఎమ్మెల్యే కరణం బలరాం టీడీపీ నుంచి ఫిరాయించి వైఎస్ఆర్సీపీలో చేరాలని నిర్ణయించుకోవడంతో సీన్ మారిపోయింది. కరణం బలరాం అధికారికంగా వైఎస్ఆర్సీపీలో చేరలేదు కానీ.. ఆయన కుమారుడు చేరిపోయారు. ఇప్పుడు వారిద్దరూ చీరాలలో వైఎస్ఆర్‌సీపీని లీడ్ చేస్తున్నారు. కానీ తన పట్టు నిలుపుకునేందుకు చాలా రోజులుగా వారికి పోటీగా ఆమంచి కృష్ణమోహన్ ప్రయత్నిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో తన వర్గాన్ని కూడా నిలబెట్టారు. అయితే పార్టీ ఫిరాయించినప్పుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ను కరణం బలరాం కుమారుడు వెంకటేష్ కే ఇచ్చేందుకు జగన్ నిర్ణయించారు. ఆమంచి కృష్ణమోహన్ కు న్యాయం చేసేందుకు ఆయనకు పక్కనే ఉన్న పర్చూరు నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమించారు. కానీ పర్చూరు విషయంలో ఆమంచి అంత సంతృప్తిగా లేరని.. ఎలాగైనా చీరాల నుంచే పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఆమంచి కృష్ణమోహన్ తో పాటు ఆయన సోదరుడు స్వాములు కలిసే రాజకీయాలు చేస్తూంటారు. దీంతో ఆమంచి స్వాములు ఇప్పుడు జనసేనలో చేరే దిశగా ఉండటంతో వైఎస్ఆర్‌సీపీలో సంచలనం అవుతోంది. టీడీపీ, జనసేన మధ్య పొత్తు ఉండి.. పొత్తులో భాగంగా చీరాల జనసేనకు వస్తే అక్కడి నుంచి ఆమంచి సోదరుల్లో ఒకరు పోటీ చేస్తారని చెబుతున్నారు. పొత్తు ఉంటే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నమ్ముతున్నారు. ఈ క్రమంలో ఆమంచి సోదరుల రాజకీయం వైఎస్ఆర్‌సీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# అయ్యన్న వెలమ కుల ద్రోహి

విశాఖపట్నం టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుపై టీడీపీ రెబెల్ నేత ఈర్లె శ్రీరామ్మూర్తి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయ్యన్నపాత్రుడు కులం కోసం బతికే నేత కాదని... కులం మీద బతికే వ్యక్తి అని విమర్శించారు. ఆయన వెలమ కులద్రోహి అని మండిపడ్డారు. రాజకీయంగా తనను ఎదగనీయడం లేదని, అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రెవెన్యూ ఉద్యోగానికి 2018లో తాను రాజీనామా చేశానని... అప్పటి నుంచి టీడీపీకి సేవలందిస్తున్నానని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ ఇస్తానని తనకు గతంలో హామీ ఇచ్చిన చంద్రబాబు మాట తప్పారని అన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి శ్రీరామ్మూర్తి పోటీ పడుతున్న విషయం గమనార్హం. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుతో సన్నిహితంగా ఉండటం వల్లే అయ్యన్నపాత్రుడు తనపై కక్ష సాధిస్తున్నారని శ్రీరామ్మూర్తి అన్నారు. ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసినా తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఉపాధ్యాయ సంఘాలు, పట్టభద్రులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పారు. అయ్యన్నది ఉత్తరాంధ్ర కాదని... ఆయనది కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని అల్లిపూడి గ్రామం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని వలస నేతలు పాలిస్తున్నారని చెప్పే అర్హత అయ్యన్నకు లేదని చెప్పారు.

# పార్టీ మార్పు పై స్పందించిన మాజీ ఎమ్మెల్యే జయ మంగళ

కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళ పార్టీ మార్పుపై స్పందంచారు. ప్రస్తుతానికి తెదేపా ఇంచార్జ్ గానే కొనసాగుతున్నా. కొల్లేరు ప్రాంత సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం సమస్యలు సీఎం జగన్మోహన్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇస్తే పార్టీ మార్పుపై ఆలోచిస్తాని అన్నారు. అభిమానులు కార్యకర్తలతో నిర్ణయించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తా. 1999 నుంచి తెదేపాకు సేవలందిస్తున్న , ఇటీవల కాలంలో పార్టీలో గ్రూపు రాజకీయాలు అధికమయ్యాయి. పదవులపై ఆశ లేదు పదవులు వెంట్రుకతో సమానం. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ఆఖరి క్షణం వరకు అభ్యర్థిత్వాన్ని ప్రకటించకపోగా కామినేని శ్రీనివాసరావు, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జి, వెనిగండ్ల రాము కైకలూరు అభ్యర్థిగా వస్తున్నారంటూ తెదేపా నాయకులు పుకార్లు పుట్టిస్తున్నారు. పెద్దపెద్ద నాయకులు పార్టీని వీడి వెళ్లిపోయిన ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ నాయకులతో పార్టీ బలోపేతానికి కృషి చేశాను. ప్రజాసేవ కోసం సొంత వ్యాపారాలను వదులుకొని రాజకీయాలకు వచ్చాను. కార్యకర్తలు అభిమానులతో చర్చించాకే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు.

# ఎంపీలు...ఒక్కటైనట్టేనా

విశాఖపట్టణం, ఫిబ్రవరి 13,రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి శనివారం విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ ఇంటికి వెళ్లారు. ఇటీవల ఎంవీవీ సత్యనారాయణ గారి కుమారుడు శరత్ చౌదరి - జ్ఞానిత వివాహం బెంగళూరులో జరిగింది. రిసెప్షన్ విశాఖపట్నంలో నిర్వహించారు. అయితే ఈ రెండు శుభకార్యాలకూ విజయసాయిరెడ్డి హాజరు కాలేకపోయారు. దీంతో కొత్త జంటను ఆశీర్వదించడానికి ఆయన ఎంవీవీ సత్యనారాయణ ఇంటికి వెళ్లారు. కానీ కొత్త జంట విశాఖలో లేరు. దీంతో అక్కడి నుంచి వీడియో కాల్ చేసి మాట్లాడి ఆశీర్వదించారు.విజయసాయిరెడ్డి ఇలా ఎంపీ ఇంటికి వెళ్లడం వైసీపీలోనే ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. కొంత కాలంగా ఇద్దరు నేతల మధ్య సరిపడని పరిస్థితి ఉంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లోనే ఈ విభేదాలు, ఈగోలు తారాస్థాయికి చేరుకున్నట్టు వైసీపీ శ్రేణులే చెబుతున్నాయి. ఒకరితో ఒకరికి పొసగక, ఒకరిగుట్టు ఇంకొకరు బయట పెట్టుకుంటూ మొత్తం పుట్టి ముంచేసేలా తయారైందని కొంత కాలంగా వైసీపీ నేతలు వారిలో వారు మథనపడుతున్నారు. రాజకీయ నాయకుల మధ్య సఖ్యత లేకపోవడం.. ఆధిపత్య పోరు.. ఒకరి పరిధిలోకి.. ఒకరి వ్యాపార సామ్రాజ్యంలోకి ఇంకోరు చొరబడడం.. వంటివి ఇరు వర్గాల మధ్య జరిగాయి. విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ.. వైస్సార్సీపీలో నంబర్ టూగా చెలామణి అవుతున్న విజయసాయి రెడ్డిలు పరస్పర విమర్శలు కూడా చేసుకున్నారు. విశాఖ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములు.. రైతుల దగ్గరున్న వివాదాస్పద భూములను విజయసాయి రెడ్డి చవగ్గా కొన్ని.. రికార్డులు మార్చేసి ఇంకొన్ని తన బంధువుల పేర్లమీద్ మార్చేసుకున్నారని.. ఇంకొన్ని అయితే భూ యజమానులను భయపెట్టి చవగ్గా ఎంతో కొంత ఇచ్చి రాయించుకున్నారని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయంపై మీడియాకు కూడా సమాచారం ఇచ్చారని వైసీపీలో గుసగుసలు వినిపించాయి. తర్వాత విజయసాయిరెడ్డి కూర్మన్నపాలెంలో- ఎంవీవీ సత్యనారాయణకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ 11 ఎకరాల ప్రయివేట్ భూమిని డెవలప్మెంట్‌కు తీసుకున్న దాంట్లో ఉన్న లొసుగులను మీడియాకు ఇచ్చారు. ఇది సంచలనం అయింది. ఇలా ఇలా ఒకరి బాగోతాన్ని ఒకరు బయటపెట్టుకుని మొత్తం పార్టీ పరువు తీస్తున్నారని హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. చివరికి విజయసాయిరెడ్డికి ఉత్తరాంధ్ర బాధ్యతలను తొలగించారు. అయినప్పటికీ ఆయన విశాఖ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో ఎంవీవీ సత్యనారాయణతో రాజీకి వచ్చినట్లుగా తెలుస్తోంది. మామూలుగా అయితే ఆయన వచ్చే వారు కాదని.. కానీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో.. పార్టీ నేతల మధ్య వర్గ పోరాటం ఉంటే సర్దుబాటు చేసుకోవాల్సిందేనని హైకమాండ్ ఆదేశించడతోనే ఆయన ఎంవీవీ ఇంటికి వెళ్లినట్లుగా వైఎస్ఆర్‌సీపీ వర్గాలు చెబుతున్నాయి.

# వివాదాలకు కేంద్రంగా పానకాల స్వామి

గుంటూరు, ఫిబ్రవరి 13,మంగళగిరిలో ప్రసిద్ధి చెందిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం. ఇప్పుడు ఈ ఆలయం వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. దక్షిణ భారతదేశంలోనే అతి పురాతన దేవాలయంగా మరియు లక్ష్మీ నరసింహ క్షేత్రాలలో ఒకటిగా ఉన్న ఈ దేవాలయం ప్రస్తుతం రాజకీయాలకు వేదికగా మారింది, మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి ఆనుకొని ఉన్న పెద్ద కోనేరు ఇప్పుడు హాట్ టాపిక్ గా వార్తల్లో ఉంది. ఈ కోనేరు నుండి నీటిని తీసుకొని స్వామివారికి నిత్యం అభిషేకం చేయడం కోసం పాండవుల కాలంలో ఈ కోనేటిని నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. అయితే ఈ కోనేరు పునర్నిర్మాణం కొరకు వైసీపీ ప్రభుత్వం కోటిన్నర రూపాయలు వెచ్చించి మరమ్మత్తులు నిర్వహిస్తుంది, కడపకు చెందిన ఓ కాంట్రాక్టర్ దీని మరమత్తులు చేపట్టారు.స్థానిక ఎమ్మెల్యే నిత్యం ఈ కోనేరు వద్ద సంచరిస్తున్నారని, కాంట్రాక్టర్ స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి బినామీ అని, నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనుల్లో భాగంగా నీటిని తోడి, పూడిక తీయాలని నిర్ణయించి ఆ పనులు జరుగుతుండగా, కోనేటి అడుగు భాగంలో గుప్త నిధులు ఉన్నాయని ఒక వర్గం చెబుతుంది. అయితే ఇంత పురాతన కోనేటిని మరమ్మతులు చేసేటప్పుడు సీసీటీవీ తో భద్రత కల్పించి ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ పర్యవేక్షణలో మరియు నిపుణుల పర్యవేక్షణలో మరమ్మతులు నిర్వహిస్తే పారదర్శకంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి స్థానిక ఎమ్మెల్యేని అధికారులని డిమాండ్ చేస్తుంది. అయితే ఈ డిమాండ్ ను ఎవరు పట్టించుకోలేదు దాంతో నేడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ నేతలకు ఉన్న మరియు భక్తులు అనుమానాలను టిడిపి నేతలు వెల్లడించారు.అయితే తమ ఆరోపణలకు సమాధానం ఇవ్వడం లేదని పనులు పారదర్శకంగా జరగడంలేదని స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పై టిడిపి సీనియర్ నేత పోతినేని శ్రీనివాస్, తమ్మిశెట్టి జానకి దేవి లు మండిపడ్డారు. ఎంతో ప్రసిద్ధి చెందిన లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునర్నిర్మాణంలో తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని పలు అనుమానాలకు తావిచ్చే విధంగా అధికారుల తీరు ఉందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు స్పందించి భక్తుల మనోభావాలను గౌరవించాలని పలు ధార్మిక సంస్థలు కూడా కోరుతున్నాయి. అయితే ప్రశ్నించిన వారి గొంతు నొక్కే విధానంలో కేసులు పెడతారని భయంతో కొంతమంది భక్తులు బహిరంగంగా వ్యాఖ్యానించడానికి భయపడుతూ విమర్శలు చేయడం కనపడుతుంది.

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు

అనపర్తి తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజక వర్గంలో 17న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షు డు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అనపర్తిలో మాజీ మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన చర్యనున్న రూట్ మ్యాప్ ను, బహిరంగ సభ సమావేశ స్థలాలను మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లా రావు,జవహర్, చిన్నరాజప్పలు,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రామ కృష్ణా రెడ్డి తో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. ఈ నెల 15, 16, 17 తేదీలలో చంద్రబాబు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్య టనకు విచ్చేస్తున్నారని,15, 16 తేదీల లో జగ్గంపేట, పెద్దాపురం నియోజకవ ర్గాల ను పూర్తి చేసుకుని, 17న అనపర్తి నియోజకవర్గంలో పర్యటిస్తారన్నారు. ఫిబ్రవరి 17వ తారీఖున సామర్ల కోటలో బయ ల్దేరి వేట్లపాలెం, మేడపాడు, పెదబ్రహ్మ దేవం మీదుగా ఇల్లపల్లి జోడు నాదాల తూము వద్దకు చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి బిక్కవోలు, బల భద్ర పురం, లక్ష్మీనరసాపురం మీదుగా అనపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని , అనపర్తి గ్రామ పంచాయతీ కార్యా లయం వద్ద ప్రజలను ఉద్దే శించి ప్రసంగిస్తారన్నారు. చంద్ర బాబు నాయుడు ప్రసంగం పూర్తయిన తరువాత రామవరంలో మాజీ ఎమ్మె ల్యే నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహన్ని ఆవిష్కరించి, మూలారెడ్డి ఇంటి వద్ద మూలా రెడ్డి చిత్ర పటానికి నివా ళుల ర్పిస్తారన్నారు.అక్కడి నుంచి రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ కి చేరుకొని హైదరాబాద్ కి ప్రయాణమవు తార న్నారు.

## ఏపీలో ఆగని గంజాయి దందా



విశాఖపట్టణం, ఫిబ్రవరి 13, ఏపీలో నిత్యం ఏదో చోట గంజాయి పట్టుబడుతుంది. పోలీసుల కళ్లుగప్పి గంజాయి తరలిస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో గంజాయి గుప్పుమంది. ఆంధ్ర యూనివర్సిటీలో సెక్యూరిటీ గార్డులు గంజాయి విక్రయిస్తున్నారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేసి, నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఆంధ్ర వర్సిటీ సెక్యూరిటీ ఆఫీసర్ కారు డ్రైవర్ ఈ ఉదాంతంలో కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. పోలీసులు ఇప్పటికే నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. ఈ దాడుల్లో రెండు వాహనాలను సీజ్ చేశారు. గంజాయి విక్రయిస్తున్న ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు. ఏకంగా ఏయూలో గంజాయి పట్టుబడడంతో తీవ్ర కలకలం రేగింది. ఏకంగా సెక్యూరిటీ గార్డులు గంజాయి విక్రయిస్తుండడంతో సంచలనం అయింది. అయితే ఇప్పుడు సెక్యూరిటీ గార్డులు గంజాయి ఎవరికి విక్రయించారో విచారణ చేపట్టారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. విశాఖ నగరంలో గంజాయి అక్రమ రవాణాపై సెబ్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. వరుసగా దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. ముందస్తు సమాచారం మేరకు బృందాలుగా ఏర్పడిన సెబ్ పోలీసులు వేపగుంట జంక్షన్ నుంచి హనుమంత వాక వరకు సినీ ఫక్కీలో ఛేజింగ్ చేసి 150 కేజీల గంజాయి, గంజాయి తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నారు. నగరంలోకి భారీగా సరఫరా అవుతుందని సమాచారం రావటంతో అధికారులు వేపగుంట జంక్షన్ వద్ద రూట్ వాచ్ నిర్వహించారు. అధికారులను గమనించిన స్మగ్లర్లు కార్ ను అడవివరం జంక్షన్ మీదుగా హనుమంతవాకకు మళ్లించారు. మరో సెబ్ అధికారుల బృందం హనుమంతువాక వద్ద కాపు కాయడంతో గంజాయితో సహా కారును వదిలేసి నిందితుడు పరారయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న విశాఖపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు కారును గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన నిందితులను గుర్తించి త్వరలోనే అరెస్టు చేయడం జరుగుతుందని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా అడ్డుకోవడంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని సెబ్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ నుంచి తెలంగాణ హైదరాబాద్ కు గంజాయిని తరలిస్తుండగా ఓ వ్యక్తిని బాచుపల్లి పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 41 కిలోల గంజాయి, ఫోన్, కియా కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ చింతల్ కు చెందిన శివరాత్రి నరేందర్ వైజాగ్ నుంచి హైదరాబాద్ కు గంజాయి తరలిస్తున్నాడు. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఆర్సీఆర్ కాలనీ వద్ద పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. 41 కిలోల గంజాయి సెల్ఫోన్ కియా కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# కొత్త గవర్నర్ నజీర్ సంగతేంటీ

విజయవాడ, ఫిబ్రవరి 13,సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని ఏపీ గవర్నర్ గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు 4 ఏళ్ల పాటు సర్వోన్నత న్యాయస్థానం జడ్జిగా సేవలు అందించిన జస్టిస్ అబ్దుల్ నజీర్... పలు కీలక తీర్పులు వెలువరించారు. మాజీ జడ్జికి గవర్నర్ గిరీ కట్టబెట్టడంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించగా... బీజేపీ తిప్పికొట్టింది.మంది గవర్నర్ల నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఇందులో మార్పులతో పాటు కొత్త నియామకాలు ఉన్నాయి. నలుగురు బీజేపీ నేతలు సహా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్... కొత్తగా గవర్నర్లుగా నియమితులైన వారిలో ఉన్నారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గా నియమితులయ్యారు. ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ను ఛతీస్ ఘడ్ గవర్నర్ గా నియమించారు. వీరితో పాటు పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లతో పాటు పలువురిని బదిలీ చేశారు.ఆంధ్రప్రదేశ్ కి మూడో గవర్నర్ గా రానున్న ఎస్ అబ్దుల్ నజీర్.. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించి.. ఈ ఏడాది జనవరి 4న పదవీ విరమణ పొందారు. 1958 జనవరి 5న అప్పటి మైసూర్ రాష్ట్రం ( ప్రస్తుతం కర్ణాటక) బెలువాయిలో జన్మించిన ఆయన... ముడిబిద్రిలోని మహావీర్ కళాశాలలో బీకాం గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. మంగళూరులోని కొడియాల్ బైల్ లోని ఎస్డీఎమ్ కళాశాల నుంచి ఎల్ఎల్బీ పట్టా అందుకున్నారు. 1983లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి... కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి స్థాయికి చేరుకున్నారు. కర్ణాటక హైకోర్టులో సేవలు అందిస్తుండగానే ... పదోన్నతి పొంది, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ గా చేయకుండానే.. దేశ సరోన్నత న్యాయస్థానానికి న్యాయమూర్తిగా ఎంపికైన మూడో జడ్జగా గుర్తింపు పొందారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా... 2017, ఫిబ్రవరి 17 నుంచి 2023 జనవరి 4 వరకు సేవలు అందించారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా దాదాపు నాలుగేళ్లు సేవలు అందించిన జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్... పలు కీలక తీర్పులు వెల్లడించారు. ఆయోధ్య - బాబ్రీ మసీదు .. ట్రిపుల్ తలాక్ .. నోట్ల రద్దు .. గోప్యత హక్కు వంటి కీలక కేసుల్లో తీర్పు వెలువరించిన ధర్మాసనంలో ఆయన ఒకరు. 2019లో ఆయోధ్య వివాదంపై చారిత్రాత్మక తీర్పు వెలువరించిన ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు బెంచ్ లో... జస్టిస్ అబ్దుల్ నజీర్ కూడా ఒకరు. ధర్మాసనంలోని అయిదుగురు న్యాయమూర్తులు ఆయోధ్యలో రామమందిరం నిర్మాణానికి అనుకూలంగా తీర్పునిచ్చారు. రిటైర్మెంట్ కి రెండు రోజుల ముందు నోట్ల రద్దుపై జస్టిస్ అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. దేశంలో పెద్ద నోట్లు రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2016 నవంబర్ 8న ఇచ్చిన నోటిఫికేషన్ ని ఈ బెంచ్ సమర్థించింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లోపభూయిష్టంగా లేదని పేర్కొంది. అనంతరం... జనవరి 4న పదవీ విరమణ చేసిన జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ పేరుని గవర్నర్ పదవికి కేంద్రం సిఫారసు చేయగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఏపీ గవర్నర్ గా నియమిస్తున్నట్లు పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేశారు.మరోవైపు... రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ని గవర్నర్ గా నియమించడంపై... విపక్ష కాంగ్రెస్ కేంద్ర సర్కార్ పై విమర్శలు గుప్పించింది. మోదీ కోసం పనిచేసిన వారికి గవర్నర్ గిరీ ఇస్తున్నారని దుయ్యబట్టింది. మోదీ అదాని కోసం పనిచేస్తున్నారని... మోదీ కోసం పనిచేసిన వారు గవర్నర్లు అవుతున్నారని విమర్శిస్తూ... కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ ట్వీట్ చేశారు. మరి ప్రజల కోసం ఎవరు పనిచేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయరామ్ రమేశ్... 2012లో అరుణ్ జైట్లీ మాట్లాడుతున్నట్లుగా ఉన్న వీడియోను షేర్ చేశారు. "పదవీ విరమణ తర్వాతి హోదాలు.. పదవిలో ఉన్నప్పుడు ఇచ్చే తీర్పులని ప్రభావితం చేస్తాయి" అని జైట్లీ చెబుతున్నట్లుగా ఆ వీడియోలో ఉంది కాంగ్రెస్ నుంచి వస్తోన్న విమర్శలను.. బీజేపీ ఖండించింది. శ్రీ రామ జన్మభూమి వివాదంపై తీర్పు వెలువరించడమే జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన పాపంగా.. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు పరిగణిస్తున్నాయని... అందుకే గవర్నర్ గా ఆయన నియామకాన్ని తప్పుపడుతున్నాయని బీజేపీ సంస్థాగత కార్యదర్శి బీఎల్ సంతోష్ అన్నారు.

## గుప్త నిధుల కోసం బాలుడి బలికి యత్నం

విజయవాడ,ఫిబ్రవరి 13, ఎన్టీఆర్ జిల్లాలో కలకలం రేగింది. గుప్త నిధుల పేరుతో ఓ బాలుడినే బలి ఇచ్చేందుకు యత్నిస్తున్నారన సమాచారం అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తోంది. మూఢత్వాలతో కొందరు మానవత్వం మరిచిపోయి ప్రవర్తిస్తున్నారన్న టాక్ నడుస్తోంది. కోట్ల విలువైన నిధులు వస్తాయని నమ్మి పాపాలకు పాల్పడుతున్నారని మాట వినిపిస్తోంది. ఎన్టీఆర్ జిల్లా చౌటపల్లి గ్రామంలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేస్తున్నారన్న సమాచారంతో గ్రామస్తులు వణికిపోయారు. ధైర్యం చేసిన కొందరు గ్రామస్థులు తిరువూరు మండలం టేకులపల్లి- చౌటపల్లి గ్రామాల సరిహద్దుల వద్దకు వెళ్లారు. గ్రామస్తులు వెళ్లేసరికి అక్కడ కొంతమంది గుంపుగా నిలబడి ఉన్నారు. వాళ్లను పరిశీలిస్తే... వారితో పూజారులు, ఓ బాలుడు కూడా ఉన్నాడు. అంతేకాదు.. ఆబాలుడి తండ్రి కూడా గుంపులో ఉన్నాడు. ఎందుకు వచ్చారు. ఇక్కడ ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెప్పారు. బాలుడు గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. అనుమానం వచ్చిన గ్రామస్థులు పోలీసులకు పోన్ చేశారు. బాలుడిని నరబలి ఇచ్చేందుకు తీసుకొచ్చారని... వెంటనే రావాలని సమాచారం అందించారు. ఖాకీలు వచ్చి వారిని అక్కడి నుంచి తీసుకెళ్లారు.గుప్త నిధుల కోసమే ఎనిమిది మంది సభ్యుల గుంపు వచ్చిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వీళ్లంతా బుగ్గపాడు, తిరువూరు, ఏరుకోపాడు, టేకులపల్లి వాసులని చెబుతున్నారు. మొత్తం 8మంది గుప్తనిధుల ముఠాలో నలుగురు పారిపోయారని తెలిపారు. నలుగురు మాత్రమే తమకు చిక్కారని వారిని పోలీసులకు అప్పగించినట్టు వివరించారు. బాలుడిని అడిగితే ఏవో పూజలు అన్నాడని గ్రామస్థులు తెలిపారు. తన తండ్రే పిలిస్తే తాను అక్కడకు వచ్చానంటూ బాలుడు ఏడుస్తూ చెప్పిన విషయం వీడియోలో ఉంది. తను ఏ తప్పు చేయలేదని బాలుడు వివరించాడు. ఓ కారు మూడు బైక్‌లలో ఈ ముఠా వచ్చినట్టు చెబుతున్నారు గ్రామస్థులు. వాళ్లు అనున్న ప్లాన్ వర్కౌట్ అయితే వెళ్లిపోవడానికి ఆ వెహికల్స్‌ను రెడీ చేసినట్టు చెబుతున్నారు. ఓ దిక్కున కారు, బైక్, మరో మూలన రెండు బైక్స్ ఉంచినట్టు పేర్కొన్నారు. గ్రామస్థులు తమను గమనించారని గ్రహించిన ముఠాలోని నలుగురు సభ్యులు రెండు బైక్స్ వేసుకొని పరారైనట్టు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పాదయాత్రపై వైసీపీ డ్రోన్ నిఘా

తిరుపతి, ఫిబ్రవరి 13, (న్యూస్ పల్స్)తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగుతోంది. రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణతో జన ప్రభంజనంలా సాగుతున్న పాదయాత్రను డీఫేమ్ చేయడమే లక్ష్యంగా అధికార వైసీపీ సోషల్ మీడియా టీమ్ ఇప్పటి వరకూ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో వైసీపీ తనకు మాత్రమే తెలిసిన రివర్స్ ప్రతిభకు పదును పెట్టింది.గ్రామంలోకి లోకేష్ పాదయాత్ర ప్రవేశించడానికి ముందే ఖాళీ రహదారులను డ్రోన్ ల ద్వారా చిత్రించి లోకేష్ పాదయాత్రకు జనం కరవయ్యారని బిల్డప్ ఇచ్చుకోవడానికి నానా తంటాలూ పడుతోంది. జనం లేని ఖాళీ ప్రాంతాలను ఫొటోలు తీసి పంపించాలంటూ పోలీసులపై ఒత్తిడి తెస్తోంది. అలా చేయకపోతే సస్పెన్షన్ తప్పదంటూ హెచ్చరికలూ చేస్తోంది. దీంతో అనివార్య పరిస్థితుల్లో ఏ రోజు కారోజు లోకేష్ పాదయాత్ర షెడ్యూల్ ప్రకారం ఆయన పర్యటించబోయే గ్రామాలలో ఆయన కంటే ముందే పోలీసులు ద్విచక్రవాహనాలలో చుట్టేసి ఖాళీ రోడ్లను, మైదానాలను ఫొటోలు తీస్తున్నారు. అక్కడితో ఆగకుండా డ్రోన్ ల ద్వారా ఖాళీ ప్రదేశాలను చిత్రీకరిస్తున్నారు. వాటన్నిటినీ ఎప్పటికప్పుడు వైసీపీ సోషల్ మీడియా కార్యాలయానికి పంపిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ప్రభుత్వ సలహాదారు సజ్జల కుమారుడు సజ్జల భార్గవ రెడ్డి ఆధ్వర్యంలో 50 మందితో కూడిన బృందం లోకేష్ పాదయాత్రకు జనం కరవయ్యారు అని ఎస్టాబ్లిష్ చేయడమే లక్ష్యంగా పని చేస్తోంది. ఈ బృందమే తమకు అందిన ఫొటోల ఆధారంగా లోకేష్ పాదయాత్ర విఫలం అంటూ సామాజిక మాధ్యమంలో ట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు.ఇందు కోసం లోకేష్ పాదయాత్రలో జనం లేరు అని కనిపించేలా తమకు అందిన ఫొటోలను ఉపయోగిస్తున్నారు. ఇందు కోసం తమకు ఫొటోలు, డ్రోన్ చిత్రీకరణలను పంపించాలంటూ పోలీసులపై తీవ్ర మైన ఒత్తిడి తీసుకు వస్తున్నారు. అసలు ఇప్పటికే లోకేష్ పాదయాత్రకు పోలీసులు 'పై' నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఎక్కడ ఆయన ప్రసంగించబోయినా అడ్డుకుంటూ, ఆఖరికి ఆయన మైక్ ను లాగేసుకోవడమే కాకుండా, నిలబడిన స్టూల్ ను కూడా గుంజుకున్న పరిస్థితి.ఇది చాలదన్నట్లు లోకేష్ పాదయాత్రకు జనాదరణ లేదని చిత్రీకరించేందుకు పోలీసులు పై వారి ఒత్తిడి మేరకు చేస్తున్న ప్రయత్నాలు నవ్వు పుట్టిస్తున్నాయి. పోలీసుల ప్రయత్నాలపై సామాజిక మాధ్యమంలో సెటైర్లు పేలుతున్నాయి. అలాగే లోకేష్ పాదయాత్ర సాగే గ్రామాలలో పోలీసులు ముందుగానే ద్విచక్రవాహనాల్లో పర్యటించి పాదయాత్రలో పాల్గొంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందంటూ హెచ్చరికలు కూడా జారి చేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు మీడియా ముఖంగా ఆరోపణలు గుప్పించారు. సజ్జల కుమారుడి అత్యుత్సాహంతో లోకేష్ పాదయాత్రకు మరింత క్రేజ్ పెరుగుతోందన్న అభిప్రాయం కూడా సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఎంతగా అడ్డుకోవాలని ప్రయత్నిస్తే అంతకు రెండింతలుగా జనం లోకేష్ కు మద్దతుగా పాదయాత్రలో భాగం పంచుకునేందుకు వస్తున్నారని తెలుగుదేశం శ్రేణులు చెబుతున్నాయి. లోకేష్ పాదయాత్రకు జనం లేరంటూ వైసీపీ సోషల్ మీడియా వింగ్ ఎంతగా ప్రచారం చేస్తుంటే అంతకు రెండింతలుగా నెటిజన్లు లోకేష్ పాదయాత్రకు జనం ప్రభంజనంలా కదిలి వస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారని చెబుతున్నారు.

## ఈజీమనీ కోసం చేతివాటం

కర్నూలు, ఫిబ్రవరి 13, (న్యూస్ పల్స్)ఈజీమనీకి అలవాటుపడుతోంది యువత. ఎంత నిఘా వున్నా తమ పని కానిచ్చేస్తున్నారు. తాజాగా నంద్యాలతో ఓ కేటుగాడు జ్యూయలరీ షాప్ సిబ్బందినే బురిడీ కొట్టించాడు. సీసీ కెమెరాల నిఘా , సెక్యూరిటీ గార్డుల బందోబస్తు , సిబ్బంది అప్రమత్తతతో వుండే చందన బ్రదర్స్ షోరూమ్ లో చేతివాటం ప్రదర్శించాడు ఓ కేటుగాడు. దొరలా వెళ్లి సిబ్బంది కళ్ళు గప్పి, రూ.2 లక్షల విలువైన గోల్డ్ ఛైన్ కాజేసి , తీరిగ్గా కాఫీ తాగి దర్జాగా వెళ్ళిపోయాడు. చోరీ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకుని షాక్ కు గురైన సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.నంద్యాలలోని చందన బ్రదర్స్ షోరూంలో బిజినెస్ పలచగా వుంది. సిబ్బంది భోజనం చేసి, రిలాక్స్ గా వుండే మధ్యాహ్నం సమయంలో షోరూంలో కాలు పెట్టాడు కేటుగాడు. గోల్డ్ సేల్స్ కౌంటర్ వద్దకు వెళ్లి , చైన్ల మోడల్స్ చూడటం మొదలు పెట్టాడు. సేల్స్ మెన్ శివకుమార్ కొన్ని మోడల్స్ చూపించాడు. శివకుమార్ ఏమరుపాటుగా వున్న సమయంలో తాను తెచ్చుకున్న నకిలీ ఛైన్ ను పెట్టి, గోల్డ్ చైన్ ను కాజేసి ,.తనకు నచ్చిన మాడల్స్ లేవని చెప్పి జారుకున్నాడు కేటుగాడు. ఐతే గోల్డ్ చైన్ల సంఖ్య కరెక్ట్ గా వున్న నాణ్యతలో తేడా రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు శివకుమార్. రూ 2 లక్షల విలువైన 34.గ్రాముల గోల్డ్ ఛైన్ ను కాజేసాడు కేటుగాడు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టారు టూ టౌన్ పోలీసులు. చుట్టూ సి.సి.కెమెరాలు , భద్రత వున్న చందన బ్రదర్స్ షోరూంలో చోరీ జరిగిన తీరుపై ఆశ్చర్యపోతున్నారు పోలీసులు. రికార్డుల్లో వున్న ఫోటోలను పరిశీలించగా , నిందితుడు స్థానికేతరుడని తేలింది. దీంతో అతని కోసం గాలిస్తున్నారు పోలీసులు.

# జన్మభూమి ఎక్స్ ప్రెస్ లో లేడి టీటీఈ రుబాబు

**ప్రయాణికుల పై దాడికి దిగిన టీటీ ప్రతిభ భారతి**

విశాఖపట్నం జన్మభూమి ఎక్స్ ప్రెస్ లో టీటీఈ ప్రతిభా భారతి ప్రయాణికుల పై తిట్లదండకం ఎత్తుకుంది. హైద్రాబాద్ నుండి విశాఖ కు వచ్చే జన్మభూమి ఎక్స్ ప్రెస్ లో ఘటన చోటు చేసుకుంది. జన్మభూమి ఎక్స్ ప్రెస్ రద్దీగా ఉండటంతో కొంత మంది ప్రయాణికులు అనుకోకుండా ఎసి కంపార్టమెంట్ ఎక్కారు. ఎసి కంపార్టమెంట్ ఎక్కి నెక్ట్ స్టేషన్ లో జనరల్ బోగికి వెళ్ళతామని ఆ ప్రయాణికులు అన్నారు. అయినా వినిపించుకోకుండా రన్నింగ్ ట్రైన్ లో దాడి చేసిన టీటీడీ కొంత మందిని రన్నింగ్ లోనే తొసివేసే ప్రయత్నం చేసింది. మరికొంత మందికి రిసిప్ట్ లేకుండా భారీ పైన్లు విధించింది. మరికొంత మంది పై దాడి చేసింది. ఈ నేపథ్యంలో విశాఖ రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. టీటీఈపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. జిఆర్పి పోలీసులకు పిర్యాదు చేసారు.

# రోజా వర్సెస్ నాగబాబు

చెన్నై, ఫిబ్రవరి 13, (న్యూస్ పల్స్)జబర్దస్త్ షోలో పక్కపక్కనే కూర్చొని ఒకరిపై ఒకరు కామెడీ పంచులు, జోకులు వేసుకున్నారు మంత్రి రోజా, నటుడు నాగబాబు. అలా జడ్జీలుగా కొనసాగుతూ చాలా ఏళ్ల పాటు కామెడీషో ను రక్తికట్టించారు. అయితే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయయాయి. రాజకీయాల పరంగా ఒకరికి ఒకరు బద్ధశత్రువులుగా మారిపోయారు. సోషల్ మీడియా వేదికగా ఒకరిని ఒకరు తిట్టిపోసుకుంటున్నారు. పరుష పదజాలంతో కౌంటర్లు, సైటేర్లు వేసుకుంటూ వార్తల్లో నిలుస్తారు. ఇటీవల తన నగరి నియోజకవర్గంలోని నింద్ర మండలం బీజీ కండ్రిగ, ఎంసీ కండ్రిగ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.11 లక్షలు నిధులు కేటాయించారు. వాటితో గ్రామాల్లో తాగునీటి బోరు, పైపులైన్లకు మంత్రి రోజా పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలో ఇలా ప్రతిరోజు పండుగ వాతావరణంలో ప్రజలతో గడపడం ఆత్మసంతృప్తి కలిగించిందంటూ ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను మంత్రి రోజా సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. అయితే వీటిపై జనసేన నేత సెటైరికల్‌గా స్పందించారు. ' హంద్రీనీవా సుజలా స్రవంతి ప్రారంభించిన రోజా..చిత్తూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల ప్రజల దాహార్తిని తీర్చిన వైసీపీ (మాయ) పార్టీ నాయకురాలు రోజా!. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమలోని 6.025 లక్షల ఎకరాలకి సాగునీరు, 33 లక్షల మందికి త్రాగునీరు అందినట్లు సమాచారం' అని ట్విట్టర్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు.తాజాగా ఈ ట్వీట్‌కు స్ట్రాంగ్‌గా కౌంటరిచ్చారు రోజా. 'ఆ గ్రామ ప్రజలు ఐదు దశాబ్దాలుగా ఈ నీటి కోసమే ఎదురుచూస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి పైప్ లైన్ లాగి తాగునీటికి ఇచ్చాం నాగబాబు.

# రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు, ఈ కేసే తప్పనిసరి



నందికొట్కూరు ఫిబ్రవరి 13 నందికొటూరు మండల పరిధిలోని రామగట్లు, క్రమణకొటూరు, బాల్లవరం "రైతు భరోసా కేంద్రాన్ని మరియు పంట పొలాలను మండల వ్యవసాయ అధికారిని సోమవారం పరిశీలించారు.

**పి.ఎం. కిసాన్ డబ్బులు పోస్ట్ ఆఫీస్ అకౌంట్లో కూడా జమ**

ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడు .ఈ పంట నమోదు చేసుకున్న ప్రతిరైతు ఈ కేవేసీ చేయించుకోవాలని తెలిపారు పి.ఎం. కిసాన్ విధకంలో భాగంగా రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని నేరుగా పోస్ట్ ఆఫీస్ అకౌంట్లో కూడా జను అయ్యేందుకు ప్రభత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అర్హులై ఉండి కూడా వ్యక్తిగత బ్యాంకు పాస్ పుస్తకం, మొబైల్, ఆధార్ కార్డ్ అప్డేట్స్, తదితర కారణాల వల్ల ఇంకనూ పి.ఎం. కిసాన్ డబ్బులు జమ కాని వారు సుమారు 93 మంది రైతులు ఉన్నారని, వారందరూ రాబోయే 13వ విడత డబ్బులు జమ కావాలంటే తప్పని సరిగా పోస్ట్ ఆఫీస్ అకౌంటును ఓపెన్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బద్వేల్ లో చెలరేగుతున్న బొగ్గు మాఫియా

**ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమంగా బొగ్గు రవాణా**

**బొగ్గుతో పాటు ఎర్రచందనం అక్రమ రవాణా**

**అక్రమ రవాణాకు నకిలీ పర్మిట్లు నకిలీ ముద్రలు**



బద్వేలు బద్వేల్ కేంద్రంగా బొగ్గు మాఫియా గత కొంతకాలంగా చెలరేగిపోతుంది ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రతిరోజు టన్నులకొద్ది బొగ్గు ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు ఇది చాలాకాలంగా నడుస్తుంది అడిగేవారు లేకపోవడంతో వారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది బొగ్గు అక్రమంగా ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ ప్రతిరోజు లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం బద్వేల్ నియోజకవర్గం లో ఏడు మండలాలు ఉన్నాయి ఏడు మండలాల చుట్టూ విస్తారంగా అడవులు ఉన్నాయి ప్రధానంగా లంకమల్ల అభయారణ్యం బద్వేల్ కు అత్యంత సమీపంలో ఉంది బొగ్గు రవాణాకు కేవలం ఐదు మందికి మాత్రమే అటవీ అధికారులు అనుమతులు ఇచ్చారు వీరిలో కొందరు సబ్ ఏజెంట్లు నియమించుకొని వారి ద్వారా టన్నుల కొద్ది బొగ్గు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం గ్రామాలకు చుట్టుపక్కల ఉన్న తుమ్మ చెట్లను నరికి వాటిని బొగ్గుగా మార్చి తరలిస్తున్నారు అలాగే అడవుల్లో ఎంతో విలువైన అయినా భారీ చెట్లను నరికించి వాటిని బొగ్గుగా మారుస్తున్నారు అనుమతులు ఒకచోట అయితే మరోచోట చెట్ల నరికి వాటిని బొగ్గుగా మార్చడం ఎంతోకాలంగా జరుగుతుంది అట్టివ అధికారులకు సిబ్బందికి ఈ విషయం తెలిసి కూడా తెలియనట్లు ఉండడం ఆరోపణలకు కారణం అవుతుంది అనుమతులు అడ్డుపెట్టుకొని కూలీలను అడవుల్లోకి తీసుకువెళ్లి చెట్లను నరికిస్తున్నారు ఇప్పటికే అడవుల్లో ఎంతో విలువైన చెట్లు వీరి అత్యాశకు బలైపోయాయి ముఖ్య విషయం ఏమిటంటే ఎంతో విలువైన ఎర్రచందనం చెట్లు కూడా కూలీల చేత నరికించి ఎంతో రహస్యంగా బొగ్గు బస్తాల కింద పెట్టి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నట్లు సమాచారం బొగ్గు కంటే ఎర్రచందనం ఎంతో విలువైనది కావడంతో వీరి దృష్టి ఎర్రచందనం చెట్లపై పడింది ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనం చెట్లు లంక మల్ల అభయారణంలో ఉన్నాయి ఎకరాల కొద్ది ఎర్రచందనం చెట్లు లంక మల్ల అభయారణ్యంలో ఉన్నాయి ఈ విషయం కూడా అందరికీ తెలుసు బొగ్గు అనుమతుల అనుమతుల కాంట్రాక్టు పొందిన వారు తమ ఏజెంట్లు కూలీల ద్వారా ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని చిన్న చిన్న దుంగలుగా చేసి వాటిని అడవిలోనే ఒక రహస్య ప్రాంతంలో దాచి ఉంచుతారు బొగ్గు రవాణా కోసం బద్వేల్ లో లారీలు మాట్లాడుకొని వాటిని అడవిలోకి తీసుకువెళ్లి బొగ్గు బస్తాలు ఎక్కించక ముందే ఎర్రచందనం దుంగల్తో సగం పైగా నింపుతారు ఆ తరువాత వాటిపై బొగ్గు ఉన్న బస్తాలు వేస్తారు చూసేవారికి బొగ్గు రవాణా అవుతున్నట్లు కనిపిస్తుంది లారీ వారు అనుకున్న చోటికి చేరితే అన్ని ఖర్చులు పోను లక్షల్లో మిగులుతుంది ఇలా ప్రతినెల 20 లారీల వరకు రవాణా జరుగుతూ ఉంటుంది ఇది కూడా అందరికీ తెలిసిన విషయమే గతంలో ఒకసారి బద్వేల్ మీదుగా ఐదు బొగ్గు లారీలు ఎటువంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు రవాణా అవుతుండడంతో ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసి కాపు కాసి పట్టుకున్నారు వాటిని ఒక ప్రాంతంలో దాచి ఉంచి భేరసారాలు కుదిరిన తర్వాత లక్షల రూపాయలు దండుకొని వాటిని వదిలిపెట్టారు అప్పట్లో ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది ఆ తరువాత ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి రావడంతో చర్యలు తీసుకున్నారు కానీ జరగ వలచిన నష్టం అప్పటికే జరిగిపోయింది ఇప్పటికీ అలాంటి తంతు జరుగుతూనే ఉంది గతంలో గతంలో అనేక ఇబ్బందులు పడేవారు బొగ్గు అక్రమ రవాణా ఎర్రచందనం తరలించడం అలవాటు పడిన తర్వాత ఇప్పుడు కోటానుకోట్లకు పడగ లెత్తారు ఇది అందరికీ తెలిసిన సత్యమే వారు ఎవరు అనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు వీరి అక్రమాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి

# దిల్లీ మేయర్ ఎన్నికపై సుప్రీం కీలక వ్యాఖ్య

దిల్లీ: దిల్లీ మేయర్ ఎన్నిక వరుసగా వాయిదా పడుతూనే ఉంది. ఇప్పటికే మూడుసార్లు ఈ ఎన్నిక ప్రక్రియకు ఆటంకం కలగగా..మరోసారి వాయిదా పడింది. నామినేటెడ్ సభ్యులు ఓటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. దీనిపై శుక్రవారం విచారణ జరిపేందుకు కోర్టు అంగీకరించింది. దాంతో గురువారం జరగాల్సిన ఎన్నిక మరోసారి వాయిదాపడినట్లైంది. ఈ కేసును విచారణకు స్వీకరిస్తూ సుప్రీం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం కీలకవ్యాఖ్య చేసింది. 'నామినేటెడ్ సభ్యులకు ఓటు హక్కు లేదని చట్టంలో స్పష్టంగా ఉంది' అని పేర్కొంది.గత డిసెంబర్‌లో జరిగిన దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో ఆప్ విజయం సాధించింది. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్(126)ను దాటి.. 134 స్థానాలను కైవసం చేసుకుంది. మెజారిటీ ప్రకారం మేయర్ పదవి ఆప్‌కే దక్కే అవకాశాలు ఉంటాయి. కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా



నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్స్ చేత ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి కారణమయ్యింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేయడానికి అనుమతి లేదంటూ ఆప్ వ్యతిరేకిస్తోంది. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

## సిపిఐ పార్టీ కార్యాలయం నిర్మాణం కొరకు భూమి పూజ

తుగ్గలి:తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి గ్రామం నందు సిపిఐ పార్టీ కార్యాలయం నిర్మాణం కొరకు సిపిఐ పార్టీ నాయకులు సోమవారం రోజున స్థలాన్ని శుభ్రపరిచి భూమి పూజను నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయ నిర్మాణం కొరకు బండలను పాతారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని, మండలంలో మొదటగా సిపిఐ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నబి రసూల్,కర్నూలు జిల్లా దళిత కుల పోరాట సమితి గురుదాసు,తుగ్గలి మండలం కార్యదర్శి సుల్తాన్,కర్నూలు సిపిఐ కార్యవర్గ సభ్యులు రోల్లపాడు వెంకటేష్,రాంపల్లి పెండేకల్లు ఆర్ఎస్ ,రామకొండ,పెండేకల్, మారెళ్ళ,బొందిమడుగుల,హుసేనాపురం, కడమకుంట్ల,రోళ్ళపాడు తండా గ్రామాల కార్యదర్శులు,సిపిఐ కార్యకర్తలు, సిపిఐ సానుభూతిపరులు ఈ పార్టీ కార్యాలయ నిర్మాణంలో తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 14వ తేదీ సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనను జయప్రదం చేయండి.సిపిఐ నాయకులు

నంద్యాల :- నంద్యాల జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు ఫిబ్రవరి 14వ తేదీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర ప్రతినిధి బృందం మల్యాల ఎత్తిపోతల పథకం పోతిరెడ్డిపాడు. ముచ్చుమర్రి. సిద్దేశ్వరం. భానుకచెర్ల. వెలుగోడు. ప్రాజెక్టుల పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతాంగం ప్రజలు.. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి. జి సోమన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ధనంజయుడు ఇన్సాఫ్ నాయకుడు మధు భాష.ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉమ్మడి కర్నూలు.నంద్యాల జిల్లాలో అప్పర్ భద్ర ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాల సాగునీటి వసతి లేకుండా రైతాంగం ఇబ్బందులకు గురి అవుతారని తెలిసిన పార్లమెంటు సమావేశాలలో రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు కర్ణాటకలో జరుగుతున్న ఎన్నికలను దృష్టి పెట్టుకొని ఆ ప్రాంత రైతులను మభ్య పెట్టేందుకు 5300 కోట్లు బడ్జెట్లో లో ప్రకటిస్తే నోరు మెదపకుండా ఉండిరాష్ట్రంలో ఏ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో ప్రాతినిథ్యం ఉంటే వాటిపైన కూడా ఏమాత్రం మాట్లాడకపోవడం సిగ్గుచేటని జిల్లా లో రైతాంగానికి నష్టం జరుగుతుందని తెలిసిన జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఏ మాటకూడ మాట్లాడకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం దుర్మార్గమని అని అన్నారు. జిల్లాలోని నందికొట్కూరు- ఆత్మకూరు ప్రజలు సాగునీటికి ఉన్న నది జలాలు తాగునీటికి లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని రెండు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరాకపోవడం విచారకరమని ఫిబ్రవరి 14వ తేదీన జరుగు సిపిఐ రాష్ట్ర ప్రతీనిధి బృందం ప్రాజెక్టు ల పరిశీలన అనంతరం జిల్లాలో సాగునీటిలో జరుగుతున్న అన్యాయం పైన తాగనీటి సమస్య పైన రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని జిల్లాలోని రైతులు ప్రజలు విరిగా పాల్గొని జయప్రదం చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

## శ్రీ కాళహస్తి బ్రహ్మోత్సవాలకు కూరగాయలు వితరణ

**--. లారీకి జెండా ఊపి పంపిస్తున్న మార్కెట్ ప్రసాద్ దంపతులు**

నంద్యాల :-: సుదూర ప్రాంతాల నుంచి శ్రీ కాళహస్తి ఈశ్వరని దర్శనం కోసం వచ్చే లక్షలాది మంది భక్తులకు దేవస్థానం వారు ఏర్పాటు చేసే అన్నప్రసాదంలో కూరగాయలు కొన్నేళ్లుగా ఉచితంగా ఇవ్వడం అదృష్టంగా భావి స్తున్నామని నంద్యాల జిల్లా వాసి మార్కెట్ ప్రసాద్ అన్నారు.శ్రీ కాళహస్తి బ్రహ్మోత్సవాల్లో నిత్యాన్నదాన కార్యక్రమానికి మార్కెట్ ప్రసాద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కూరగాయలు కొన్ని సంవత్సరాలుగా వితరణ చేస్తున్నారు. ఈ శివరాత్రి పర్వదినం సందర్భంగా దేవస్థానం వారికి ఇరవై టన్నుల కూరగాయలను సమ కూర్చారు. నంద్యాల కూరగాయల మార్కెట్ నుంచి శ్రీ కాళహస్తి కి ప్రారంభం అయిన లారీని మార్కెట్ ప్రసాద్ దంపతులు జెండా ఊపి సోమవారం పంపించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మిమ్మ - కుమారుడు దిలీప్ - తదితరులు పాల్గొన్నారు.

# దీని వల్ల ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ ని ఆపగలరా?



ఇక సినిమా విడుదలైందంటే దాని కోసం థియేటర్ల ముందు ఫ్యాన్స్ చేసే హంగామా అంతా ఇంతా కాదు. తమ హీరోనే స్వయంగా థియేటర్ కు వచ్చినంతగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభిమానులు భారీ కటౌట్ లు కలర్ కలర్ పేపర్స్ తో థియేటర్స్ ని అందంగా తీర్చి దిద్దుతూ నానా హంగామా చేస్తుంటారు. ఇక షో మొదలైందంటే చాలా థియేటర్లో స్క్రీన్ పై నచ్చిన హీరో కనిపిస్తే చాలు కలర్ పేపర్స్ చల్లుతూ నానా రచ్చ చేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటుంటారు.అంత వరకు బాగానే వుంది. అయితే ఆ అభిమానంతో హీరో ఇంట్రడక్షన్ సీన్ లని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం.. అవి వైరల్ గా స్ప్రెడ్ అవుతూ సినిమాపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. కొంత మందైతే కీలక ఘట్టాలనే ఏకంగా నెట్టింట లీక్ చేస్తూ హల్ చల్ చేస్తున్నారు. ఇదంతా పక్కన పెడితే సినిమా పూర్తయ్యాక పలు యూట్యూబ్ మీడియా పబ్లిక్ టాక్ పేరుతో సినిమాకు హైప్ ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.లైవ్ లో మూవీ రివ్యూస్ చెప్పేస్తున్నారు. ఇలాంటి వారిపై 'ది ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ యునైటెడ్ ఆర్గనైజేషన్ ఆఫ్ కేరళ' బ్యాన్ ని విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై మీడియా ప్రశ్నించగా 'ది ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ యునైటెడ్ ఆర్గనైజేషన్ ఆఫ్ కేరళ'అధ్యక్షుడు కె.విజయ్ కుమార్ స్పందించారు. రివ్యూస్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. థియేటర్ పరిసరాల్లో ప్రేక్షకులతో సంభాషిస్తూ సినిమాపై ఒపీనియన్ ని తీసుకునే ఆన్ లైన్ మీడియా ప్రవేశాన్ని నిషేధిస్తున్నాం' అన్నారు.అంతే కాకుండా ఆన్ లైన్ మీడియా సినిమాలపై ఇస్తున్న రివ్యూలు ఆయా సినిమాల వసూళ్లపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి' అన్నారు. అంతే కాకుండా దర్శకుడు రోషన్ ఆండ్రూ కూడా నిర్మాత ఆంటోనీ పెరంబువూర్ తో కలిసి కేరళ ఫిల్మ్ ఛాంబర్ కూడా ఆన్ లైన్ రివ్యూవర్స్ ని థియేటర్స్ పరిసరాల్లోకి రాకుండా బ్యాన్ చేయాలన్నారు. దీనిపై ఫిల్మ్ చాంబర్ కేరళ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారట.ఇదిలా వుంటే 'ది ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ యునైటెడ్ ఆర్గనైజేషన్ ఆఫ్ కేరళ' తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. థియేటర్లలో ఆడియన్స్ అనవసరంగా షాట్స్ తీస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాడాన్ని అరికట్టండి అందులో తప్పులేదు. కానీ మీడియాని మాత్రం కట్టడి చేయాలనే ఆలోచనతో బ్యాన్ చేయాలనుకోవడం సరికాదని దీని వల్ల ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ ని ఆపగలరా? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





# బాబీ సింహా వసంత కోకిల పరిస్థితేంటీ?

కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలు హారర్ థ్రిల్లర్ కథలతో రూపొందిన కోలీవుడ్ సినిమాలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటం తెలిసిందే. క్యారెక్టర్ ఆర్టిస్ట్ లుగా వున్న వారు ఈ తరహా సినిమాలతో హీరోలుగా మంచి గుర్తింపుని సొంతం చేసుకోవడమే కాకుండా తమిళ తెలుగు భాషల్లో మరిన్ని అవకాశాల్ని సొంతం చేసుకున్నారు... హీరోలుగా కీలక క్యారెక్టర్ ఆర్టిస్ట్ లుగా రాణిస్తున్నారు. గత కొన్నేళ్ల క్రితం 'పిజ్జా' సినిమాతో తెలుగు తమిళ భాషల్లో మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న విజయ్ సేతుపతి ఆ మూవీ ద్వారా రెండు భాషల్లోనూ మంచి క్రేజ్ ని దక్కించుకున్నాడు.ఆ రోజు నుంచి విభిన్నమైన సినిమాల్లో హీరోగా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనదైన మార్కు నటనతో ఆకట్టుకుంటున్నాడు. తన తరహాలోనే టాలెంటెడ్ యాక్టర్ గా గుర్తింపుని సొంతం చేసుకున్న బాబీ సింహా హీరోగానూ రాణించాలనుకుంటున్నాడు. జిగర్తాండ సినిమాతో నటుడుగా ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న బాబీ సింహా తెలుగులోనూ డిస్కోరాజా మసాలా పదమ్ పంబు సట్టై రీసెంట్ గా 'వాల్తేరు వీరయ్య' సినిమాల్లో నటించాడు.తెలుగులోనూ మంచి అవకాశాల్ని దక్కించుకున్నా తన స్థాయి నటనని ప్రదర్శించే అవకాశం బాబి సింహాంకు రాకపోవడంతో అతని ప్రతిభ తెలుగు ప్రేక్షకులకు పూర్తి స్థాయిలో తెలిసే అవకాశం దక్కలేదు. 'వాల్తేరు వీరయ్య'లో నటించినా పూర్తి స్థాయి పాత్ర కాకపోయినా ఈ సినిమాతో తెలుగు లో బాబీ సింహా మంచి అవకాశాల్ని దక్కించుకోవడం మొదలు పెట్టాడు. ఇదిలా వుంటే బాబీ సింహా హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'వసంత కోకిల'. రమణన్ పురుషోత్తమ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఈ శుక్రవారం తమిళ తెలుగు భాషల్లో థియేటర్లలోకి వచ్చేసింది.కశ్మీర పర్దేశి హీరోయిన్ గా నటించిన ఈ మూవీని తెలుగులో రామ్ తళ్లూరి రిలీజ్ చేశారు. ఇదొక హారర్ థ్రిల్లర్. రొటీన్ లైఫ్ ఉద్యోగంతో విసిగిపోయిన ఓ యువకుడు తన ప్రేయసితో ఏకాంతంగా గడపాలని బయటికి వెళతాడు. ఈ ప్రయాణంలో అనివార్య కారణాల



వల్ల అడవిలో వసంత కోకిల అనే హోటల్ లో ఆగాల్సి వస్తుంది. అక్కడ ఈ జంటకు అనూహ్య సంఘటనలు ఎదురవుతాయి?.. ఆ తరువాత ఏం జరిగింది? వఈరి కథ ఎలా సుఖాంతమైంది అన్నదే అసలు కథ.థ్రిల్లర్ సినిమాలు మినిమమ్ గ్యారెంటీ అంటుంటారు. గతంలో రూపొందిన థ్రిల్లర్ లు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో బాక్సాఫీస్ వద్ద నెట్టుకొచ్చిన సందర్భాలు చాలానే వున్నాయి. కానీ ఈ సినిమా మాత్రం ఆ విషయంలో కాస్త తడబడినట్టుగా తెలుస్తోంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ నేపథ్యంలో సాగే ఈ కథకు ఇంటర్వెల్ బ్యాంగ్ తో ఆకట్టుకున్న దర్శకుడు కంటెంట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడం.. బలమైన కంటెంట్ లేకపోవడంతో ప్రేక్షకుల్ని పెద్దగా ఆకట్టుకోలేకపోయిందనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. బాబీ సింహా క్యారెక్టర్ ఆర్టిస్ట్.. విలన్. అలాంటి వ్యక్తి హీరోగా సినిమా అంటే ఏదో స్పెషల్ వుంటేనే ప్రేక్షకులు ఓన్ చేసుకుంటారు. అది పక్కన పెట్టి రొటీన్ థ్రిల్లర్ స్టోరీతో హీరోగా ఆకట్టుకోవాలంటే కష్టమే.

# రిటైర్మెంట్ ప్రకటించిన ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్



ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్, ఆ దేశ పరిమిత? ఓవర్ల మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ఇవాళ (ఫిబ్రవరి 13) ప్రకటించాడు.అంతర్జాతీయ క్రికెట్‌కు ఇదివరకే (2022 జూన్ 28) గుడ్‌బై చెప్పిన మోర్గాన్.. తాజాగా అన్ని ఫార్మాట్ల ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ట్విటర్ వేదికగా వెల్లడించాడు. మోర్గాన్.. ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న తర్వాత మిడిల్‌సెక్స్ (ఇంగ్లండ్ కౌంటీల్లో), సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో పార్ల్ రాయల్స్ జట్ల తరఫున కొనసాగుతున్నాడు. తాజాగా వీటి నుంచి కూడా వైదొలుగుతున్నట్లు పేర్కొన్నాడు.అయితే క్రికెట్‌తో తన అనుబంధం కొనసాగుతుందని స్పష్టం చేశాడు. వ్యాఖ్యాతగా, విశ్లేషకుడిగా బ్రాడ్‌కాస్టర్లతో తన అనుబంధం కొనసాగుతుందని తెలిపాడు. తాను విడుదల చేసిన లేఖలో మోర్గాన్ ఇలా అన్నాడు. విశ్వవ్యాప్తంగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడటం వల్ల చాలా నేర్చుకున్నానని, ఈ క్రమంలో చాలామంది వ్యక్తులతో జీవితకాల పరిచయం ఏర్పరచుకున్నానని తెలిపాడు.అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగిన తర్వాత కుటుంబంతో ఎక్కువగా గడపగలుగుతున్నానని.. తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఇంకాస్త అధిక సమయం వారికి కేటాయించే అవకాశం ఉంటుందని అన్నాడు. తన క్రికెట్ జర్నీలో తోడుగా, అండగా ఉన్న అభిమానులకు, సహచరులకు, కుటుంబానికి మోర్గాన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపాడు.కాగా, ఐర్లాండ్ జట్టు తరఫున అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించిన మోర్గాన్.. ఇంగ్లండ్ తరఫున తన 13 ఏళ్ల కెరీర్‌లో 225 వన్డేలు, 115 టీ20లు ఆడాడు. ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు, అత్యధిక పరుగుల రికార్డులు మోర్గాన్ పేరిటే నమోదై ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్‌కు తొలి వన్డే ప్రపంచకప్ అందించిన 36 ఏళ్ల మోర్గాన్.. గత సంవత్సరకాలంగా ఫిట్‌నెస్ సమస్యలు, ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు.ఏడేళ్ల పాటు ఇంగ్లండ్ కెప్టెన్‌గా సేవలందించిన మోర్గాన్.. కెరీర్ మొత్తంలో (ఐర్లాండ్‌తో కలుపుకుని) 16 టెస్టులు, 248 వన్డేలు, 115 టీ20లు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190